## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 106 గురువారం, జూలై 18, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2


# రుణమాఫీలో రోల్‌మోడల్ కావాలి: సీఎం రేవంత్

### కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్

### తెలంగాణ మోడల్‌పై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి

### నేడు లక్షలోపు.. నెలాఖరులోపు లక్షన్నర వరకు...

### ఆగస్టులో రూ.2 లక్షల వరకు మాఫీ అమలు



హైదరాబాద్: రైతు రుణమాఫీ విషయంలో తెలంగాణ దేశానికి రోల్‌మోడల్ కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. వ్యవసాయ విధానంలో రాష్ట్రం మోడల్‌ను దేశం అనుసరించేలా ఉండాలని అన్నారు. ప్రతి రైతుకు రుణ విముక్తి కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రైతు ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకే రుణమాఫీ చేస్తున్నామని చెప్పారు. 'గురువారం సాయంత్రం 4 గంటలకు రూ.లక్ష వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తున్నాం. రూ.7 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్తాయి. నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు మాఫీ చేస్తాం. ఆగస్టులో రూ.2 లక్షల వరకు మాఫీ చేసి ప్రక్రియను పూర్తి చేస్తాం..'అని స్పష్టం చేశారు. బుధవారం మధ్యాహ్నం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో జరిగిన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు.

**మాట ఇస్తే చేస్తామన్న నమ్మకం కలిగించాలి**

'నా జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు. రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్‌గాంధీ మాట ఇచ్చారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తామని

(మిగతా 2వ పేజీలో)



# ప్రాజెక్టులకు రూ.11 వేల కోట్లు కావాలి

### ఆర్థిక శాఖను కోరనున్నామన్నమంత్రి ఉత్తమ్

### ఈ ఏడాది పూర్తయ్యే ప్రాజెక్టులు ఏ-కేటగిరీలో


### ఇచ్చంపల్లి వద్ద ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం

హైదరాబాద్: రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టు నిర్మాణ పనులకు గాను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.11 వేల కోట్లను రాష్ట్ర తుది బడ్జెట్‌లో కేటాయించాల్సిందిగా ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు అందించనున్నట్లు నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులపై బుధవారం ఆయన జలసౌధలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మధ్యంతర బడ్జెట్‌లో

(మిగతా 2వ పేజీలో)

## ప్రైవేటు 'కోటా' వివాదం.. కర్ణాటక ప్రభుత్వం వెనకడుగు

2లో



# మన కష్టం ప్రజలకు తెలియాలి

- మన కష్టం ప్రజలకు తెలియాలి..
- కొత్త ప్రభుత్వంపై ఆశలు ఉంటాయి
- సమస్యలన్నీ పోవాలనే ఆత్రుత ఉంటుంది..
- కానీ, రాష్ట్రంలో ఏ శాఖలోనూ పైసా లేదు
- పిల్లల పరీక్షలకు విద్యా శాఖ వద్ద ఉండే
- నిధులు సైతం ఊడ్చేసిన గత సర్కారు
- కొత్త అప్పులకు ఏ దారినీ వదిలిపెట్టలేదు..
- కేంద్ర పథకాలన్నీ నాడు దుర్వినియోగం
- దీంతో ఆ పథకాలను వాడుకోలేని పరిస్థితి..
- అయినా ఏదీ ఆగకుండా చూస్తున్నాం
- ఇవన్నీ ప్రజల దగ్గరకు తీసుకువెళ్లండి..
- టీడీపీ ఎంపీలకు చంద్రబాబు నిర్దేశం



అమరావతి, జూలై 17 : ఆర్థికంగా తీవ్రమైన క్లిష్ట పరిస్థితులు ఉన్నా వాటిని ఎదుర్కొంటూ ఎంత కష్టపడుతున్నామో ప్రజలకు తెలియాలని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా బుధవారం ఆయన కొందరు టీడీపీ ఎంపీలతో వివిధ అంశాలపై మాట్లాడినట్లు సమాచారం. "రాష్ట్రంలో ఏ శాఖలోనూ పైసా కూడా నిధులు లేవు. వైసీపీ దిగిపోతూ ప్రభుత్వాన్ని దివాలా తీయించింది. అత్యవసర ఖర్చుల కోసం శాఖల వద్ద అంతర్గతంగా ఉంచుకొనే డబ్బును కూడా ఊడ్చేశారు. పదోతరగతి పిల్లల నుంచి పరీక్షల కోసం చెల్లించే ఫీజులను విద్యా శాఖ వద్ద ఉంచి పరీక్షల ఖర్చుల కోసం వాడతాం. చివరకు ఆ డబ్బులు కూడా ఉంచకుండా వేరే పనుల కోసం వాడేశారు. చిన్న చిన్న పనులకు కూడా డబ్బులు లేవు. అయినా ఏదో రకంగా నెట్టుకువస్తున్నాం. ఏదీ ఆగకుండా చూసుకొంటున్నాం" అని ఆయన వారికి వివరించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పిలుపు మేరకే తాను ఢిల్లీ వచ్చినట్లు ఆయన తెలిపారు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు మిత్రపక్షాలతో ఒకసారి మాట్లాడే

(మిగతా 2వ పేజీలో)



2లో

# 19న ఢిల్లీకి పవన్‌కల్యాణ్

### ఉప ముఖ్యమంత్రి హోదాలో తొలి పర్యటన

### జల్ జీవన్ సమీక్ష సమావేశంలో పాల్గొంటున్న పవన్

# రుణమాఫీలో రోల్‌మోడల్ కావాలి: సీఎం రేవంత్



పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పాం. అయితే ఆర్థిక నిపుణులు కష్టమని చెప్పారు. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. కానీ ఆనాడు ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు. పార్టీకి నష్టమని తెలిసి కూడా సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం. రాహుల్‌గాంధీ కూడా మాట ఇచ్చారంటే అది చేసి తీరుతారన్న నమ్మకం కలిగించడం మన బాధ్యత. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ రూ.28 వేల కోట్ల రుణాలు కూడా మాఫీ చేయలేకపోయారు. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల కాలంలోనే రూ.31 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేసే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. ఈ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి..'అని ముఖ్యమంత్రి చెప్పారు.

### హామీని నిలబెట్టుకున్నామని సగర్వంగా చెప్పాలి

'కేసీఆర్ లాగా మాటలు చెప్పి రైతులను మభ్యపెట్టడం లేదు. ఏకమొత్తంలో రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మంచి పనిని ప్రజలకు వివరించాలి. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో కార్యక్రమాలు నిర్వహించి హామీని నిలబెట్టుకున్నామని సగర్వంగా చెప్పాలి. తెలంగాణలో రైతు రుణమాఫీపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. రాహుల్ ఇచ్చిన హామీని అమలు చేశామన్న విషయాన్ని పార్టీ ఎంపీలు పార్లమెంటులో ప్రస్తావించాలి. ఎక్కడికక్కడ పండుగ వాతావరణంలో రుణమాఫీ సంబురాలు చేయాలి..'అని రేవంత్ పిలుపునిచ్చారు.

### నిద్రలేని రాత్రులు గడిపాం: డిప్యూటీ సీఎం భట్టి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రూపాయి రూపాయి పోగు చేసి రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తున్నామని, ఇందుకోసం నిద్ర లేని రాత్రులు గడిపామని చెప్పా రు. ఎవరినీ వదలకుండా అందరికీ రుణమాఫీ వర్తింపజేస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులందరూ తల ఎత్తుకుని ఎక్కడా తగ్గకుండా ప్రచారం చేయాలని, ప్రతి పోలింగ్ బూత్, ఓటర్ వద్దకు కార్యక్రమాన్ని తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రూ.7 లక్షల కోట్ల అప్పులతో అధికారాన్ని చేపట్టినా, నెలల వ్యవధిలోనే రూ.2 లక్షల రుణమాఫీని, ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని చెప్పారు. క్షేత్రస్థాయిలో తగిన ప్రచారం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు ప్రతి గ్రామానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని చెప్పి రైతులు, ప్రజల హృదయాలను గెలవా లని పిలుపునిచ్చారు. సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షు లు, టీపీసీసీ ఆఫీస్ బేరర్లు, పలు కార్పొరేషన్ల చైర్మ న్లు, కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి నేతలు పాల్గొన్నారు.

### సరిగ్గా ప్రచారం చేసుకోలేకపోతున్నాం: సీఎం

సమావేశంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. గత ఏడు నెలల కాలంలో రూ.30 వేల కోట్లు సంక్షేమం కోసం ఖర్చు చేసినా 3 పైసల ప్రచారం కూడా చేసుకోలేకపోయామని వ్యాఖ్యానించినట్టు తెలిసింది. 'చారానా కోడికి బారానా మసాలా'అన్నట్టు మోదీ, కేసీఆర్‌లు ఏమీ చేయకపోయినా విపరీతంగా ప్రచారం చేసుకున్నారు. కానీ మనం అలా చేసుకోలేకపోతున్నాం. ఈ విషయంలో నాతో సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులందరూ విఫలమైనట్టే. ఇప్పటికైనా జిల్లా ఇన్‌చార్జి మంత్రులు వారానికో రోజైనా తమకు కేటాయించిన జిల్లాల్లో పర్యటించాలి. స్థానిక నేతలు, కార్యకర్తలకు భరోసా ఇవ్వాలి. తామున్నామనే ధీమా కల్పించాలి. ముఖ్యమైన నేతలను కలెక్టర్లు, ఎస్పీలకు పరిచయం చేయాలి.

### 18,19, 20, 21 తేదీల్లో సంబురాలు

రైతు రుణమాఫీపై 18,19 తేదీల్లో మండల కేంద్రాల్లో, 20, 21 తేదీల్లో గ్రామాల్లో సంబురాలు చేయాలి. అంబేద్కర్ చౌరస్తాల నుంచి రైతు వేదికల వరకు మోటార్‌సైకిల్, ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ర్యాలీలు నిర్వహించాలి. గతంలో మన్మోహన్‌సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశ వ్యాప్తంగా రూ.71 వేల కోట్లు రైతు రుణమాఫీ చేస్తే ఇప్పుడు తెలంగాణలో రూ.31 వేల కోట్లు చేస్తున్నాం. తెలంగాణ మోడల్‌పై జాతీయ స్థాయిలో చర్చ జరగాలి. ఆ బాధ్యతను ఎంపీలు తీసుకోవాలి.'అని సీఎం చెప్పినట్లు సమాచారం.

# ప్రాజెక్టులకు రూ.11 వేల కోట్లు కావాలి



నీటిపారుదల శాఖకు రూ.28 వేల కోట్లను కేటాయించగా, అందులో రూ.18 వేల కోట్లు గత ప్రభుత్వం చేసిన అప్పులకే పోనున్నాయని, రూ.2 వేల కోట్లు వేతనాలు, ఇతర ఖర్చులకు పోగా ఇక రూ.8 వేల కోట్లు మాత్రమే ప్రాజెక్టుల పనులకు మిగులుతాయని చెప్పారు. పనులు జరగాలంటే రూ.11 వేల కోట్లు అవసరమని పేర్కొన్నారు. ఈ ఏడాది 8.50 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టును సాగులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఆ దిశగా పనులు ముమ్మరం చేస్తున్నామని, ఈ ఏడాది చివరికల్లా పూర్తయ్యే ప్రాజెక్టులను ఏ%-% కేటగిరీలో చేర్చాలని ఆదేశించామని తెలిపారు.

### 2025లోగా పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి

పెండింగ్‌లో ఉన్న నీల్వాయి, పాలెంవాగు, మత్తడివాగు, పింప్రి, సదర్మట్, చిన్నకాళేశ్వరం (ముక్తేశ్వర్), దేవాదుల, చనాకా కొరాటా, పాలమూరు%-%రంగారెడ్డి, డిండి లిఫ్ట్, కొడంగల్-నారాయణపేట, అచ్చంపేట, ఎస్ఎల్బీసీ, సీతారామ, ఇందిరమ్మ వరద కాలువ ప్రాజెక్టులను ప్రాధాన్య ప్రాజెక్టుల జాబితాలో చేర్చి పనులు చేపట్టాలని నిర్ణయం తీసుకు న్నామని మంత్రి తెలిపారు. ఇక 2025 మార్చి లేదా డిసెంబర్ లోపు కోయిల్ సాగర్, కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా ప్రాజెక్టులను పూర్తి చేయడమే టార్గెట్‌గా పెట్టుకున్నామని చెప్పారు. గోదావరి- కావేరీ అనుసంధానంలో భాగంగా ఇచ్చంపల్లి వద్ద రిజర్వాయర్ నిర్మిస్తామని నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎన్‌డబ్ల్యూడీఏ) చేసిన ప్రతిపాదనపై శాసనసభ సమావేశాల్లో చర్చించి, నిర్ణయం తీసుకుంటామని ఉత్తమ్ చెప్పారు. నీటిపారుదల శాఖలో పదోన్నతుల ప్రక్రియను న్యాయనిపుణుల సలహా తీసుకున్నాక చేపడతామని తెలిపారు. సదర్మట్, రాజీవ్ కెనాల్ రెడీ: ఈ నెలాఖరున సదర్మట్ ప్రాజెక్టుతో పాటు ఆగస్టు 15న సీతారామ ప్రాజెక్టులో భాగంగా కట్టిన రాజీవ్ కెనాల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారని ఉత్తమ్ తెలిపారు. దీనికోసం తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సదర్మట్ ప్రాజెక్టులో మిగిలిన పనులన్నీ సత్వరం పూర్తి చేయాలన్నారు. సమావే శంలో నీటి పారుదలశాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ (జనరల్) జి.అనిల్‌కుమార్, డిప్యూ టీ ఈఎన్సీ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### 20న ఎన్డీఎస్ఏ చైర్మన్‌తో ఉత్తమ్ భేటీ

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల శాశ్వత పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) అధికారులతో చర్చించడానికి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ నెల 20న ఢిల్లీ వెళ్లనున్నారు. ఎన్డీఎస్ఏ మధ్యంతర నివేదిక అమలు, తుది నివేదికపై ఆ సంస్థ చైర్మన్ అనిల్ జైన్‌తో సమావేశం కానున్నారు. మధ్యంతర నివేదిక అమల్లో పురోగతిపై బుధవారం మంత్రి ఉత్తమ్ జలసౌధలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ జైన్‌తో ఫోన్లో మాట్లాడారు. నివేదికలో చేసిన సిఫారసుల మేరకు వానాకాలానికి ముందు బరాజ్‌ల రక్షణకు తీసుకోవాల్సిన చర్యలు పూర్తి చేశామని చెప్పారు. కాగా తుది నివేదికను సత్వరం అందించాలని మంత్రి కోరారు.

# ఢిల్లీలో కాదు గల్లీల్లో ఉండండి

## పదవుల కోసం నన్ను కలవండి టైమ్ ఇస్తా..ఓఎస్డీని నియమిస్తా

## పార్టీ, ప్రభుత్వ సమన్వయ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, జూలై 17 : 'ఢిల్లీలో ఎక్కువ ఉంటు న్నారు.. గల్లీలో తక్కువ ఉంటున్నారు' అని పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులపై సీఎం, పీసీసీ అధినేత రేవంత్‌రెడ్డి అసహనం వ్యక్తంచేశారు. 'ఇప్పట్నుంచి ఇట్ల జరుగొద్దు.. గల్లీలో ఎక్కువ కనిపించాలె.. ఢిల్లీలో తక్కువ కనిపించాలె' అని హెచ్చరించారు. 'మీకు ఏదైనా ఉంటే నన్ను కలవండి.. ప్రతిరోజు సాయంత్రం సెక్రటేరియట్‌లో సమయం కేటాయిస్తా' అని చెప్పారు.పార్టీ ప్రజాప్రతినిధులు, నేతల అపాయింట్‌మెంట్ల కోసం ప్రత్యేకంగా ఓఎస్డీని ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు. రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మొదటిసారి ప్రభుత్వానికి, పార్టీకి మధ్య సమన్వయం కోసం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ప్రజాభవన్‌లో బుధవారం కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పీసీసీ ఆఫీస్ బేరర్స్‌పై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాల సమాచారం.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు రూ.30 వేల కోట్లు ఖర్చు చేసిన విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో 'మీరు (మంత్రులు, ఎమ్మెల్యేలు),నేను ఫెయిల య్యాం' అని ఆయన వ్యాఖ్యానించినట్టు తెలిసింది. 'చేసిన పనిని మనం చెప్పుకోలేపోతున్నాం.. వారేమో (బీఆర్ఎస్) కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏ పనీ చేయడం లేదని దుష్ప్రచారం చేస్తున్నారు' అని సీఎం అసహనం వ్యక్తంచేసినట్టు తెలిసింది. 'ఇప్పటికే కొన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేశాం.. ఇంకా చేయాలినవి ఉన్నాయి.. కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు తప్పకుండా ఉంటుంది.. ఆ విషయాన్ని నాకు వదలేసి మీ పని మీరు చేయండి' అని రేవంత్‌రెడ్డి అన్నట్టు తెలిసింది.

### నలుగురు మంత్రులు, 8 మంది ఎమ్మెల్యేల డుమ్మా

ప్రభుత్వానికి, పార్టీకి మధ్య సమన్వయ సమావేశానికి నలుగురు మంత్రులు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టడంపై రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేసినట్టు తెలిసింది. ఇంతటి ముఖ్యమైన సమావేశానికి రాకూడనంతటి పని ఏముందో కనుక్కొని చెప్పాల్సిందిగా సమావేశంలోనే సీఎంవో అధికారులను ఆయన ఆదేశించినట్టు సమాచారం. మంత్రు లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క కొండా సురేఖతో పాటు 8 మంది ఎమ్మెల్యేలు గైర్హాజరయ్యారు. కొండా సురేఖ మాత్రమే వరంగల్‌లో బీరప్ప బోనాల పండుగ ఉన్న కారణంగా రాలేకపోతున్నట్టు సీఎంవో అధికారులకు సమాచారం ఇచ్చినట్టు తెలిసింది.

# మన కష్టం ప్రజలకు తెలియాలి

నిమిత్తం పిలిచారని, మన అవసరాలు చెప్పామని ఆయన వారికి వివరించారు. "బడ్జెట్‌లో కేంద్రం మన రాష్ట్రానికి భారీగా నిధులు ఇస్తుందని ఆశలు పెట్టుకోవద్దు. అలా చేయలేరు. ఒక రాష్ట్రానికి ఇస్తే అన్ని రాష్ట్రాలు వాళ్ల మీద పడతాయి. మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రం పరిస్థితి ఎంత దిగజారిపోయిఉందో చెప్పాను. వాళ్లకూ అర్థం అయింది. కానీ కొన్ని పరిమితులు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ ప?థకాల నుంచి ఎంతవరకూ తీసుకోగలమో చూసుకొని వాటిని రాబట్టుకోవాలి. గతంలో మన ప్రభుత్వం ఉన్నప్పుడు ఉపాధి హామీ ప?థకం నిధులు కేంద్రం నుంచి బాగా తీసుకోగలిగాం. ఇప్పుడు కూడా కేంద్ర ప?థకాల్లో అలా వాడుకోగలిగినవి వాడుకోవాలని చెబుతున్నారు. కేంద్ర పథకాల్లో కొన్నింటిని వాడుకోవడానికి మనం నలభై శాతం వాటా భరించాలి. అప్పుడు కేంద్రం వాటా కింద అరవై శాతం వస్తాయి. ఆ నలభై శాతం భరించాలన్నా మన ఆర్థిక పరిస్థితి భారంగానే ఉంది. అయినా ఏం చేయగలమో చూద్దాం. బడ్జెట్‌లో పోలవరం, అమరావతికి కొంత మేర కేటాయింపులు ఉండే అవకాశం ఉంది. ఏ ప?థకం కింద నిధులు అడిగినా గతంలో (వైసీపీ ప్రభుత్వం) ఇచ్చిన నిధుల ఖర్చు వివరాలను కేంద్రంలోని అధికారులు అడుగుతున్నారు. వైసీపీ ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన నిధులను ఇష్టానుసారం దారి మళ్లించి ఖర్చు చేసింది. దారి మళ్లింపునకు కేంద్రం నిబంధనలు అంగీకరించవు. దీనివల్ల అనేక ప?థకాలకు కొత్తగా నిధులు వచ్చే అవకాశం లేకుండా పోయింది. రుణాలు తీసుకోవడానికి అవకాశం ఉన్నంత మేరా నాడు వైసీపీ ప్రభుత్వం చేసేసింది. వాటిని ఏం చేశారో కూడా అర్థం కావడం లేదు. కొత్తగా రుణాలు తీసుకోవడానికి నిబంధనలు సడలించాలని కోరాం. సడలింపు లభిస్తుందని ఆశిస్తున్నాం" అని ఆయన వారికి చెప్పారు. ఏ కేంద్ర మంత్రిత్వ శాఖలోని ప?థకాల నుంచి రాష్ట్రానికి అధిక నిధులు రాబట్టవచ్చో ఎంపీలు కొంత కసరత్తు చేయాలని చంద్రబాబు సూచించారు. కొద్దిరోజుల్లో రాష్ట్రంలో మంత్రులు, శాఖల ముఖ్య కార్యదర్శులు, ఎంపీలతో ఒక సంయుక్త సమావేశాన్ని నిర్వహిస్తానని, కేంద్రంలో ఉన్న ప?థకాల పరిధిలో నిధులు రాబట్టుకోవడానికి ఎక్కడ అవకాశం ఉందో విపులంగా చర్చిస్తామని వారికి చెప్పారు. బిహార్‌కు ప్రత్యేక ప్యాకేజిని కేంద్రం ఇవ్వబోతోందన్న ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. 'అటువంటి అవకాశాలు లేవు. ఏ రాష్ట్రానికీ ప్రత్యేకంగా ప్యాకేజిని ఇవ్వరు. గతంలో కొన్ని ఈశాన్య రాష్ట్రాలకు ఇచ్చేవారు. ఇప్పుడు అది కూడా నిలిపివేశారు. విభజన చట్టం కింద ఇచ్చిన హామీల పరిధిలో మనకు కొంత అదనంగా రావడానికి అవకాశం ఉంది. దానికోసమే ప్రయత్నం చేస్తున్నాం" అని వారితో చంద్రబాబు అన్నారు.

# ప్రైవేటు 'కోటా' వివాదం.. కర్ణాటక ప్రభుత్వం వెనకడుగు

బెంగళూరు: కర్ణాటకలోని ప్రైవేటు సంస్థల్లో గ్రూప్ సీ, డీ గ్రేడ్ పోస్టుల్లో కన్నడిగులకు రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై ప్రభుత్వం వెనకడుగు వేసింది. పరిశ్రమవర్గాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో బిల్లును తాత్కాలికంగా నిలిపివేసినట్లు సమాచారం. దీనిపై రానున్న రోజుల్లో సమీక్షించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. ప్రైవేటు రంగంలో స్థానికులకు రిజర్వేషన్ తప్పనిసారి చేస్తూ కర్ణాటకలోని సిద్దరామయ్య ప్రభుత్వం కొత్త బిల్లును ఆమోదించింది. అయితే కేబినెట్ ఆమోదించిన ఈ బిల్లుపై కర్ణాటక సీఎం సిద్దరామయ్య ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు. ఆయన ట్వీట్ ప్రకారం.. రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు పరిశ్రమల్లోని గ్రూప్ సీ, డీ గ్రేడ్ ఉద్యోగాల్లో వంద శాతం కన్నడిగుల నియామకాన్ని తప్పనిసరి చేస్తూ రూపొందించిన బిల్లును రాష్ట్ర మంత్రివర్గం సోమవారం ఆమోదించిందని సీఎం పేర్కొన్నారు. కన్నడిగులు తమ రాష్ట్రంలో సంతోషంగా జీవించేందుకు అవకాశం కల్పించాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశ్యమని సీఎం పేర్కొన్నారు. సొంత రాష్ట్రంలో ఉద్యోగానికి వారు దూరం కాకూడదని తెలిపారు. కన్నడిగుల సంక్షేమమే తమ తొలి ప్రాధాన్యతగా చెప్పుకొచ్చారు. అయితే పోస్టుపై అనేక విమర్శలు వెల్లువెత్తడంతో.. తరువాత ఆయన దానిని డిలీట్ చేశారు. అనంతరం మళ్లీ సరిచేసి ట్వీట్ చేసిన విషయం తెలిసిందే.

# 19న ఢిల్లీకి పవన్‌కల్యాణ్

## ఉప ముఖ్యమంత్రి హెూదాలో తొలి పర్యటన

## జల్ జీవన్ సమీక్ష సమావేశంలో పాలొంటున్న పవన్

ఎపి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తొలి అధికారిక పర్యటన ఖరారైంది. డిప్యూటీ సీఎం హెూదాలో ఈనెల 19న పవన్ ఢిల్లీకి వెళ్తున్నారు. కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జల్ జీవన్ మిషన్ సమీక్షకు హాజరుకానున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్. ఈ సమావేశంలో ఏపీలోని పరిస్థితులను ఆయన వివరించే ఛాన్స్ ఉంది. ఈ సమావేశం తర్వాత ప్రధాని నరేంద్రమోదీతో పవన్ సమావేశం అయ్యే ఛాన్స్ ఉందని జనసేన పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బడ్జెట్‌కు ముందు కావడంతో పనిలోపనిగా ప్రధానిని కలిసి రాష్ట్రానికి నిధులను రాబట్టుకోవాలని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. దీనికోసం మోదీ అపాయింట్మెంట్ కోసం పిఎంను సంప్రదిస్తున్నారు ఎపి అధికారులు .



# గడ్చిరోలి జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్.. 12 మంది మావోయిస్టులు హతం

మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. కాల్పు ల్లో 12 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సందర్భంగా సంఘటనా స్థలం నుంచి పెద్ద ఎత్తున ఆటోమేటిక్ ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కనీసం ఆరుగంటల పాటు ఎదురుకాల్పులు జరిగినట్లు సమాచారం. మధ్యాహ్నం సమయంలో ఎదురుకాల్పులు మొదలయ్యాయని.. సాయంత్రం 6 గంటల వరకు కొనసాగినట్లు అధికారులు తెలిపారు. కాల్పుల అనంతరం సంఘటనా స్థలంలో సోదాలు నిర్వహించగా.. ఇప్పటి వరకు 12 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. సంఘటనా స్థలంలో మూడు ఏకే47లు, కార్బైన్, ఎస్ఎల్ఆర్ సహా ఏడు ఆటోమేటెడ్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో తిప్పగడ దళం ఇన్‌చార్జి డీవీసీఎం లక్ష్మణ్ ఆత్రం ఉన్నట్లు గుర్తించారు. మావోయిస్టుల కోసం భద్రతా బలగాలు అటవీ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా.. భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య వందోలియా అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు జరిగాయి. ఘటనలో సీ60కి చెందిన పోలీస్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు జవాన్‌కు బుల్లెట్ గాయాలయ్యాయి. వారిద్దరిని నాగ్‌పూర్‌కు తరలించినట్లు గడ్చిరోలి ఎస్పీ నీలోత్‌పాల్ తెలిపారు. మృతుల్లో ఇద్దరు తెలుగువారు ఉన్నట్లుగా సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# నిజంగా ప్రజా శ్రేయస్సు కోరుకునే ప్రజా పాలన అయితే అట్టి భూములకు హక్కు కల్పించండి

**ఎమ్మెల్యే కనకయ్య గారి హయాంలోనే ఆ భూములకు ట్రెంచ్ కొట్టారు అప్పుడు బయ్యారం మండల పార్టీ అధ్యక్షులు గా మూల మధుకర్ రెడ్డి గారే ఉన్నారు.**

**ఊళ్లో ఎన్ని ట్రాక్టర్లు ఉంటే అన్ని ట్రాక్టర్లతో దున్నండి అని హామీ ఇస్తున్నారు కానీ రైతులు కేసుల పాలు అయితే ఎవరు బాధ్యులు.**

**మా భూములు మాకు వస్తాయని ఆశతోనే పోడు రైతులు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేశారు.**







జన సముద్రం న్యూస్ జూలై 17 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కస్తూరి నగరం,కంబాలపల్లి,కొత్తగూడెం, కొయ్యగూడెం సుద్దరేవు, మిర్యాల పెంట గ్రామాలలో ఉన్నటువంటి పోడు భూములు దున్ను కోకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డుపడుతున్నారు ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న పోడు రైతుల సమస్యలు తీరట్లేదు గత ప్రభుత్వం అట్టి భూములకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇవ్వడం జరిగింది. ఆ పట్టాలు చెల్లుబాటు కావాలి. ట్రెంచ్ కొట్టిన వరకు భూములు దున్న కూడదని ఫారెస్ట్ అధికారులు ఇబ్బంది పెడుతున్నారు.అట్టి భూమికి ట్రెంచ్ కొట్టేటప్పుడు కోరం కనకయ్య ఎమ్మెల్యేగా ఉన్నాడు బయ్యారం మండలంలో మండల అధ్యక్షులు గా మూల మధుకర్ రెడ్డి ఉన్నాడు. నిజంగా ప్రజల శ్రేయస్సు కోరుకునే వారైతే ఆరోజు ఫారెస్ట్అధికారుల ఆగడాలని ఎందుకు ఆపలేకపోయారు. ఈరోజు తిరిగి ఆ భూముల దగ్గరికి వెళ్లి, జరిగేది జరుగుద్ది ఎన్ని ట్రాక్టర్లు ఉంటే అన్ని ట్రాక్టర్లతో దున్నుకోమని రైతులకు చెప్తున్నారు.ఇది ఎంతవరకు కరెక్ట్ అని నేను అడుగుతున్న..వారు దున్నడానికి వెళ్ళినప్పుడు ట్రాక్టర్ల మీద రైతుల మీద కేసులు అయితే ఎవరు బాధ్యత వహిస్తారు.మీ రాజకీయ లబ్ధి కోసం పోడు రైతులను అడ్డం పెట్టుకొని ఒక కీలుబొమ్మల ఆడిస్తున్నారు. ప్రభుత్వం మారితే మా బ్రతుకులు బాగుంటాయని మా భూములకు అండగా ఉంటారని నమ్మి కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు వేసి గెలిపిస్తే,ఇదేనా మీరు చేసే న్యాయం ఎన్నాళ్ళు ఇలా మోసగించి అధికారం చల ఇస్తారు.. నాటి ప్రతిపక్ష నాయకులు, నేటి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారు మరియు %వీూ% బలరాం నాయక్ గారు కూడా ఈ భూములను సందర్శించి, మీ భూములకు ఎలాంటి భయం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే తిరిగి మీ భూములు మీకు ఇస్తామని భరోసా ఇచ్చి, ఇప్పుడు ఆ భూముల మీదికి ఫారెస్ట్ అధికారులను పంపించి భూములు దున్న కుండా చేస్తున్నారు.ఇది ఎంతవరకు కరెక్ట్ అని నేను డిమాండ్ చేస్తున్నాను.ఇకనైనా మీ రాజకీయ నాటకాలు ఆపకపోతే రైతులతో పెద్ద ఎత్తున బయ్యారం మండలంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం.నాయకుల ఫోటో ఫోజులను చూసి రైతులు వెళ్లి ట్రెంచ్ లో ఉన్న భూములను దున్నీ కేసుల పాలు కావాల్సిన అవసరం లేదు.. నిజంగా ప్రజా శ్రేయస్సు కోరుకునే ప్రజా పాలనే ఇక్కడ ఉంటే అట్టి భూములను మన ప్రస్తుత ఎమ్మెల్యే మరియు మన పిఎసిఎస్ చైర్మన్ ట్రాక్టర్ లు పెట్టి దున్నించాలి.ఎందుకంటే భూములు కోల్పోయిన ప్రతి రైతు మా భూములు మాకు తిరిగి వస్తాయన్న ఆశతోనే కాంగ్రెస్ కు ఓటు వేశారు..అంటూ బానోత్ మురళి కృష్ణ బిఆర్ఎస్ పార్టీ మండల ఉప అధ్యక్షులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా ఆషాడశుద్ధ ఏకాదశి

## -దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

## -పిండి వంటల ప్రత్యేకత



జన సముద్రం న్యూస్ కోహెడ జూలై 17 :(కోహెడ ప్రసాదరావు)ఆషాడ శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని బుధవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో సంప్రదాయ బద్దంగా జరుపుకున్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో ని సీతా రామచంద్రస్వామి, శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి (హరిహర క్షేత్రం) వారల దేవస్థానం లో ఆషాడ శుద్ధ ఏకాదశి పర్వదినం సందర్భంగా శివాలయములో రుద్రాభిషేకం రామాలయంలో పురుష సూక్తోదక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చక నిర్వహకులు డాక్టర్ కోహెడ ప్రసాద్ రావు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించు కొన్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో ని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే తమ ఇండ్ల ముందు ఆవుపేడతో కలిపిన నీళ్లు చల్లి రంగురంగుల ముగ్గులు భక్తిశ్రద్ధలతో ఆలయాల్లో పూజలు నిర్వహించి, తమ ఇండ్లలో పిండి వంటల తో భుజించడం ఈ పండుగ ప్రత్యేకత. ఏకాదశి ఉపవాస దీక్ష కలిగిన వారు పండ్లు ఫలాలను ఆరగిస్తారు.ఆషాడ మాసంలో వచ్చే ఏకాదశి తొలి ఏకాదశి గా, ప్రథమ ఏకాదశి గాను పిలుస్తారు. ఈరోజు శ్రీ మహావిష్ణువు యోగ నిద్రలోకి వెళ్లే రోజు కావడంతో శయన ఏకాదశి అని కూడా పిలుస్తారు. భారతీయ సంప్రదాయంలో భాగంగా భక్తికి భక్తి తత్వానికి పుట్టినిల్లు అయిన మన భరత భూమిలో అచంచలమైన భక్తి విశ్వాసాలతో భగవతారాధన చేసి దైవానుగ్రహాన్ని పొందేందుకు మన పూర్వీకులు నియమించిన కొన్ని పర్వదినములలో తొలి ఏకాదశి పండుగ ఒకటి. ఏకాదశి అనగా 11 అని అర్థము. పురాణాల ప్రకారము విష్ణుమూర్తి ఒకనాడు తాళజంఘుడు అనే రాక్షసుడిని కుమారుడవు మురాసురునితో యుద్ధము చేసే క్రమములో అలిసిపోయి ఉండగా తన సంకల్పము చేత తన శరీరము నుంచే ఒక కన్యను జనింపజేసినట్లుగా ఆమె పేరు ఏకాదశి అని పెట్టినట్లుగా పేర్కొనబడినది. పైగా ఈమెకు మూడు వరాలను ప్రసాదించినట్లుగా పద్మ పురాణం పేర్కొన్నది. సదా విష్ణుమూర్తికి ప్రియముగా ఉండడం, తిథులలో ప్రత్యేకంగా ఉండి పూజింపబడడం, తన తిథియందు భక్తితో విష్ణువును ఆరాధించి ఉపవసించిన వారికి మోక్షం లభించే వరాలు ఏకాదశి కన్య పొందియున్నది. దీని ద్వారా ఏకాదశికి ప్రత్యేక ప్రాధాన్యత ప్రాశస్తం ఏర్పడింది. ఈ ఏకాదశి మొదలు కార్తీక శుద్ధ ఏకాదశి వరకు నాలుగు మాసములను చాతుర్మాసములని, ఇందులో వ్రతం నియమముగా ఆచరించిన చాతుర్మాస వ్రతము అని వ్యవహరిస్తారు. అదేవిధంగా తొలి ఏకాదశి రోజున గో పద్మ వ్రతము కూడా ఆచరిస్తారు అనగా గోవులలో సకల దేవతలు కొలువై ఉన్నారు కనుక గోమాతను పూజించే వ్రతమే గోవ్రతం. ఇలా ఏకాదశి వ్రతాన్ని ఆచరించిన వారికి సకల సంపదలు కలగడ మే కాకుండా విష్ణు సాయిజ్యం పొందుతారని అర్చకులు జ్యోతిష పండితులు డాక్టర్ కోహెడ ప్రసాదరావు శర్మ తెలిపారు.

# మాధకద్రవ్యాలు నిర్మూలనకు జిల్లా వ్యాప్త ఉద్యమం సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జులై 17,దెందుకూరు శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు జరిగిన సిపిఎం జిల్లా ప్లీనరీ సమావేశం నిర్ణయాలను పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా ఈ క్రింది నిర్ణయాలను తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థి యువకులను సమీకరించి పెద్ద సంఖ్యలో గంజాయి గుట్కా మరియు ఇతర మాదక ద్రవ్యాల పట్ల అవగాహన సదస్సులు వాటి వ్యతిరేక ఉద్యమాలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించినట్లు తెలియజేశారు తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చూసుకోవాలని అధికారుల పర్యవేక్షణ కొరవడితోంద ని ప్రభుత్వం మాటలు తప్ప చాతల శూన్యంగా ఉన్నాయని అన్నారు. తెలంగాణ వాస్తవ చరిత్రను ప్రజలకు తెలియజేసేందుకు సాయుధ రైతాంగ పోరాట చరిత్రను ప్రజలకు తెలియజేయడం కోసం సాయుధ పోరాట వారసత్వం గల గ్రామాల్లో సభలు సమావేశాలు నిర్వహించాలని స్థానిక సమస్యలపై సర్వేలు నిర్వహించి ఆందోళనలు చేయాలని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా స్థానిక స్థానిక సంస్థల్లో పోటీకి సిద్ధం కావాలనిసిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు పెద్ద సంఖ్యలో చేయాలని నిర్ణయించినట్లు కార్మికుల రైతాంగ వ్యవసాయ కూలీల పేద ప్రజల సమస్యలను గుర్తించి జిల్లాలో ప్రజా ఉద్యమాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు తెలియజేశారుఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాచర్ల భారతి బుగ్గ వీటి సరళ వై విక్రమ్ భూక్య వీరభద్రం బొంతు రాంబాబు ఎర్ర శ్రీకాంత్ చింతలచెరువు కోటేశ్వరరావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

# మాట తప్పం మడమ తిప్పం

# 18న 2 లక్షల రుణమాఫీ బ్యాంకులో జమ

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి జులై :172023 వ సంవత్సరంలో రుణం తీసుకున్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ ఈనెల 18న రుణ మాఫీ రైతులకు ,రైతంగానికి ఇచ్చిన మాటపై నిలబడి రైతు యొక్క రుణమాఫీ చేయడం జరుగుతుంది ఈనెల 18న రైతులు పండుగగా చేసుకోవాలి ఆరు లక్షల 70 వేల రేషన్ కార్డులు లేని వారు కూడా అర్హులే . రేషన్ కార్డు కుటుంబం గుర్తింపు కోసమే అని అన్నారు ఈనెల 18న సాయంత్రం నాలుగు గంటలకు రైతు అకౌంట్లో జమకానున్న రుణమాఫీ మొదట విడత ఒక లక్ష రూపాయలు జమకానున్నాయి. రైతు భరోసా హామీ ఇచ్చిన సందర్భంగా రేవంత్ రెడ్డి సభ వేదిక ద్వారా రైతు భరోసా 7,500 ఇవ్వనుందని ,ఆగస్టు 15న అమలు చేయబోతుందని. గత ప్రభుత్వం ఎన్నో బూటక మాటలు చెప్పి 26 వేల కోట్లు దుర్వినియోగం జరిగింది .గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన తప్పిదాలు జరిగాయి. నిజమైన రైతంగానికి సంవత్సరానికి 15 వేల రూపాయలుచొప్పున అందజేయనున్న మా ప్రభుత్వం .113కేవీ నాలుగు సబ్ స్టేషన్లు త్వరలో ఏర్పాటు కానున్నాయి. గాజి నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ మేడారం పీఏ పల్లి, మల్లారెడ్డిపల్లి113 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ లు త్వరలో ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు



# అచేతన స్థితిలో గుర్తుతెలియని మహిళ

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జులై 17జిలుగుమాడు సాయి నగర్ వెళ్లే రహదారి దగ్గర కాకతీయ చికెన్ సెంటర్ వద్ద గుర్తుతెలియని మహిళ అచేతన స్థితిలో ఉండగా గమనించిన స్థానికులు ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం వారికి తెలియజేయగా దోర్నాల రామకృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని సదరు మహిళను విచారించగా ఏమీ చెప్పలేని స్థితిలో ఉన్న మహిళ ను హుటాహుటిన మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు. మహిళకు సంబంధించిన వారు ఎవరైనా ఉంటే దయచేసి మధిర టౌన్ పోలీసులకు గాని ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం వారికి గాని తెలియజేయగలరు.ఆర్కే ఫౌండేషన్ 7702649709



# మానవత్వం చాటుకున్న మేడిపల్లి సత్యం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన పులి అంజయ్య ఇటీవల గల్ఫ్ దేశం సౌదీలో మరణించడంతో వారి దహన సంస్కారాల నిమిత్తం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంను సంప్రదించగా వారి సతీమణి పేరున మేడిపల్లి రూపాదేవి ఫౌండేషన్ తరపున వారి కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో భూపాలపట్నం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# మల్కాజిగిరి, మౌలాలి మరియు ఉప్పర్ గూడలలో

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ జూలై 17:

మొహర్రం సందర్భంగా ప్రార్థనల్లో పాల్గొన్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్, సీనియర్ లీడర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ

## -బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

జన సముద్రం దేవరకొండప్రతినిధి జులై :17మత సామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు . బుధవారం కొండమల్లెపల్లి మండలం గుమ్మడవెల్లి గ్రామంలో పీర్ల పండుగ సందర్భంగా మాజీ ఎమెల్యే రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... హిందువులు ముస్లింలు కలిసి జరుపుకునే ఏకైక పండుగ అని, అదే స్ఫూర్తితో ప్రజలందరూ సోదర భావంతో మెలగాలని ఆయన అన్నారు. రైతులకు తక్షణమే రైతుబంధు రైతుల ఖాతాలో జమ చేయాలని ఆయన ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,మాజీ సర్పంచ్ లింగం యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు పంగ లాలయ్య, యువజన విభాగం మండల అధ్యక్షులు రమావత్ తులసీరామ్, ఇస్మాయిల్, కోటేష్, వాడత్య బాలు తదితరులు ఉన్నారు.



# ఘనంగా మొహర్రం పండుగ..

దామరచర్ల మండలం.జులై 17.(జనసముద్రం న్యూస్):

దామరచర్ల మండల కేంద్రంలో మొహర్రం పండుగను కుల మతాలకు అతీతంగా కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు,మొదట గ్రామంలో పీరీల చావిడిలో పీర్లను నిలబెట్టి కుల మతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో తీర్థప్రసాదాలను డప్పు మేళాల మధ్య చావిడికి తీసుకెళ్లి అందరికీ పంచి పెట్టారు,ఇమామ్ హుస్సేన్ చేసిన మహోన్నత త్యాగాలను స్మరించుకుంటూ మొక్కుబడులను తీర్చుకున్నారు,పలువురు రాజకీయ నాయకులు పీరీలను దర్శించుకున్నారు, వారికి ముజావరులు ఘనంగా సన్మానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం పీర్లను డప్పు మేళాల నడుమ యువత కోలాహలంతో గ్రామంలోని వాడల లోకి తీసుకెళ్లారు.ఇట్టి కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్ కే మైబలి,ఎస్ కే సత్తార్,నజీర్, బాజాన్ ,అజీస్, రఫీ బాయ్,జానీ,షంషు,వాజిద్,మజ్జు,జాకీర్,ఘనీ,వార్డెన్ ఖాసీం, ముడుసు సీతయ్య, హుస్సేన్, సజ్జు,ఇమాంజాని ,నాగులు మరియు భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఏకాదశి భక్తుల సేవలో లయన్స్ క్లబ్ దేవరకొండ మానవ సేవే మాధవ సేవ

జన సముద్రం దేవరకొండప్రతినిధి జులై :17ఏకాదశి పర్వదినాన పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని గాంధీ బజారులో ఖిల్లా దుర్గాన్ని సందర్శించే భక్తుల కోసం మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తుల దాహార్తిని తీర్చుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సముద్రాల ప్రభాకర్ ,జెర్సీ వనం బిక్షమయ్య, లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వాహన దారులకు శుభవార్త

## దేవరకొండ లో ఆర్ టి ఏ కార్యాలయం త్వరలో నిర్మాణం

## దేవరకొండ నియోజక వర్గ ఎమ్మెల్యే బాలు నాయక్

జన సముద్రం దేవరకొండప్రతినిధి జులై :17స్థానిక మార్కెట్ యార్డ్ క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యేమాట్లాడుతూ.వాహన దారులు బండి రిజిస్ట్రేషన్ కోసం,లైసెన్స్‌లకోసం ఇక్కడి నుండి 80 కిలోమీటరు లు దూరం పోవలసి వస్తుంది. ఇకపై ఆదూరాన్ని తగ్గించడానికి, కొండ మల్లేపల్లి లో ఆర్ టి ఏ కార్యాలయం నిర్మాణ యోచనలో ఉన్నాదని,అందుకోసం స్థలంకూడా పరిశీలించామని ,త్వరలో కార్యరూపం దాల్చి కార్యాలయనిర్మాణం జరుగు ద ఎమ్మెల్యే బాలు నాయక్ విలేఖరుల సమావేశంలో తెలియ జేశారు. ఇట్టి కార్యక్ర మంలో సీరాజ్ ఖాన్,మహ్మద్ యునుస్,కిన్నెర హరి కృష్ణ,అలంపల్లి నరసింహ,వడ్త్య దేవేందర్, పాపా రమేష్ నాయక్,కొర్ర రాం సింగ్, విలేఖరులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## పశుపతినాథ్ దేవస్థానంలో తొలి ఏకాదశి పండుగ ఘనంగా నిర్వహించిన ఆలయ అర్చకులు

ఎల్కతుర్తి జులై 17 జన సముద్రం న్యూస్ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామంలో శ్రీ పశుపతినాథ్ స్వామి దేవాలయం లో తొలి ఏకాదశి పండుగ సందర్భంగా ఏకాదశి పండగ సంవత్సరంలో మొదటి పండుగగా భావించి భక్తుల సందడితో భక్తిశ్రద్ధలతోని ఘనంగా పూజలు నిర్వహించారు ఉదయం 6 గంటల నుండి గణపతి పూజ స్వామివారికి పంచామృత సహిత రుద్రాభిషేకాలు అర్చన కార్యక్రమాలు అష్టోత్తర బిల్వార్చన సహస్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందించామని ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజిభావన ఋషి, అనంతరాములు, కపివర్ధన్,మహేందర్, కిషోర్,విష్ణుమూర్తి, రాజేష్, స్వామి భక్తులు గ్రామ స్థులు పాల్గొన్నారు.



## ఆర్ బీ నగర్ లో పీర్ల పండుగ సందర్భంగా దట్టిలు,పూల సిరా అందజేసిన పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా జులై.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపాలిటీ లో పీర్ల పండుగ ఉత్సవాలలో భాగంగా స్థానిక మంగళవారం ఆర్ బీ నగర్ లో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి.నిర్వాహకులు విద్యుత్తు కాంతులను,అగ్ని గుండం,భక్తుల కోసం మౌలిక సదుపాయాల కల్పించారు.భక్తులు భారీ సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు.అసేదూల హారితి,కాళ్ళ గజ్జెలు ఇమ్మతి,డప్పుల మోతలతో ఆట,పాటలతో అప్రాంతమంత దద్దరిల్లింది. పీర్ల పండుగ సందర్భంగా తంగేళ్లపల్లి రవికుమార్ పూల సిరా,దట్టీలు,సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను చెల్లించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అత్యంత వైభవంగా పండుగ ఉత్సవాలను జరుపుకోవడం ఇలాంటి సంప్రదాయం అనాదిగా వస్తుందని ఆయన అన్నారు.అన్ని వర్గాల ప్రజలను శాంతి,సామరస్యం,సమైక్యతను గుర్తు చేసేది పీర్ల పండుగ అన్నారు. ప్రతి ఒక్కరూ పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని కోరారు.మొక్కిన,దర్శించుకున్న కోరిన కోరికలు తీరుతాయని భక్తుల అనాదిగా భక్తుల విశ్వాసం అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహమ్మద్ సల్లవుద్దిన్,జలీల్ ఖాన్,యాదగిరి, సత్యనారాయణ,సలీం,శంకర్, ముతవలీ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ఆశా వర్కర్స్ సిఐటియు అనుబంధం జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి



దామరచర్ల మండలం.జులై 17.(జనసముద్రం న్యూస్):ఆశా వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆశ వర్కర్స్ యూనియన్ మరియు సిఐటియు అనుబంధం జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి అన్నారు,దామరచర్ల మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 24వ తారీఖున అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ ఎమ్మెల్యేలకు 18 వ తారీఖున ఆశా వర్కర్ల కు వేతనం 18000 ఇవ్వాలని అదేవిధంగా పరీక్ష రాసే విధానాన్ని రద్దు చేయాలని వినతి పత్రాలు అందజేయాలని అన్నారు,అలాగే నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో సమ్మె చేస్తున్న సందర్భంలో మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ సమస్యలను వెంటనే అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం వచ్చి ఆరు ఏడు నెలలు గడుస్తున్నా ఆశా వర్కర్ల సమస్యలను ఇంతవరకు అమలు చేయలేదని ఈ యొక్క అసెంబ్లీ సమావేశాలలో అయినా మా సమస్యలను ముఖ్యమంత్రి తీరుస్తారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు,అదేవిధంగా 22వ తారీకు నాడు రాష్ట్రంలో ఉండే అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని మరియు 30వ తేదీ నాడు సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు,అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి ఆశా కార్యకర్తలు జిల్లాలలో ఉన్న అన్ని మండలాల పీ హెచ్ సి ఆశలందరూ కూడా ఈ యొక్క సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరు కూడా ఇట్టి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బైరం దయానంద్,ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం మండల కార్యదర్శి జయమ్మ పాల్గొన్నారు.

# క్రమశిక్షణ,మంచి ప్రవర్తన లు విద్యార్థులను విజేతలుగా నిలబెడతాయి

### దురలవాట్లు తో విద్యార్థులు జీవితాలు కోల్పోతారు.

### వాటి పర్యవసానం పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి.

### డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి



జనసముద్రం ప్రతినిధి మునగాలవిద్యార్థి జీవితంలో కీలక దశ అయిన ఇంటర్మీడియట్ దశలో విద్యార్థులు క్రమశిక్షణ తో వుండి మంచి ప్రవర్తనను అలవర్చుకోవాలని,అలాంటి విద్యార్థులు తమ జీవితంలో విజేతలు గా నిలబడతారని కోదాడ డీ ఎస్ పీ మామిళ్ళ శ్రీధర్ రెడ్డి అన్నారు. మునగాల మండల పరిధిలోని ఆకుపాముల లో గల ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజీ లో బుధవారం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల తో పలు అంశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీ ఎస్ పీ మాట్లాడుతూ విద్యార్థులు సరదా కోసమో, ఉత్సాహం కోసం దురలవాట్లు బారిన పడే అవకాశం వుందని,అలాంటి వాటి పట్ల అప్రమత్తత తో వ్యవహరించాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి తప్ప ఆడంబరాలు కోసం విలాసాలకు అలవాటు చేయవద్దని సూచించారు. ప్రస్తుతం విద్యార్థులు మొబైల్ ఫోన్ల వల్ల విద్యార్థులు ఎక్కువగా చెడు మార్గం పడుతున్నారని, విద్యార్థులకు మొబైల్ ఫోన్ వినియోగం అవసరమైన వరకు అనుమతించాలన్నారు. అదే విధంగా విద్యార్థులకు వారి అవసరాలకు తగిన డబ్బు మాత్రమే అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రస్తుతం గంజాయి, డ్రగ్స్ వినియోగంలో విద్యార్థులు ఎక్కువగా వుంటున్నారని, దీనివల్ల విద్యార్థుల చదువే కాక జీవితాలు కూడా నాశనం అవుతాయన్నారు. గంజాయి, డ్రగ్స్ రవాణా, అమ్మకాలు,వినియోగం పై రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటున్నదని ఆయన తెలిపారు. కాలేజ్ యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు విద్యార్థుల ప్రవర్తనను గమనించాలన్నారు. విద్యార్థులకు పోలీసు శాఖ, రవాణా శాఖ నిబంధనలు తెలియపరచి వాటిని పాటించే విధంగా చూడాలన్నారు. ఎన్ ఆర్ ఎస్ కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి మాట్లాడుతూ కాలేజ్ నిర్వహణలో భాగంగా విద్యార్థుల క్రమశిక్షణ కు తాము అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. క్రమశిక్షణ తో విద్యార్థులకు మంచి బోధన అందిస్తున్నామని, ప్రతి విద్యార్థి పై సునిశితంగా దృష్టి పెట్టి వారు మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, ప్రిన్సిపల్ వేణుగోపాల రావు, వైస్ ప్రిన్సిపల్ జీ వీ, పలువురు అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సబతమ్మకు జరిగిన అవమానాన్ని ఖండిస్తున్నాం

### చైర్మన్ కాంటేకార్ మధుమోహన్

### గతంలో మీరు కుడా ఇలానే వ్యవహరించారు.

### ఆత్మ పరిశీలిన చేసుకోవాలని సూచన



జనసముద్రం మహేశ్వరం ప్రతినిధి(జూలై 17): బీఆర్ఎస్ నాయకులు నబితాఇంద్రారెడ్డికి జరిగిన అవమానంపై ఎందుకు ఖండించడంలేదని మున్సిపల్ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మధుమోహన్ మాట్లాడుతూ... ఖిల్లామైసమ్మ ఆలయ ప్రాంగణంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే నబితాఇంద్రారెడ్డికి ప్రోటోకాల్ విషయంలో మహేశ్వరం నియోజకవర్గానికి జరిగిన అవమానం గా ఖండిస్తున్నామని అన్నారు. అధికారిక కార్యక్రమాల్లో ప్రభుత్వాలు తప్పనిసరిగా ఫోటో కాల్ పాటించి ప్రజాప్రతినిధులను గౌరవించాలని అందుకు విరుద్ధంగా గతంలో టిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నబితాఇంద్రారెడ్డి తుక్కగూడ మున్సిపాలిటీలో ఎలాంటి ప్రోటోకాల్ పాటించకుండా ప్రతిపక్ష బీజేపీ పార్టీ నాయకులను కార్యకర్తలను కించపరిచారని అన్నారు. రావిరాలలో జరిగిన కుల సంఘాల సమావేశంలో బీజేపీకి చెందిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లును అగౌరవ పర్చి దాడులు చేయించి నభావేదిక పైనుండి గెంటి వేసిన సంఘటన మరిచిపోలేదని, బీజేపీ నేతలపై కేసులను పెట్టించారని నబితాఇంద్రారెడ్డి ఈ విషయంపై ఆత్మపరిశీలిన చేసుకోవాలని హితువు చెప్పారు .సబితాఇంద్రారెడ్డి తనయుడు కార్తీక్ రెడ్డి ఏహొదాలో వేదికపై కూర్చుని రౌడీలను ఉసిగొల్పిదాడులకు పాల్పడ్డారని అన్నారు. ఎవరి ఖర్మ వారు అనుభవించక తప్పదన్న విషయం నిరూపితమైందని,గతంలో నబితామ్మకు మద్దతుగా నిలిచి అవినీతి అక్రమాలు అరాచకాలకు పాల్పడిన బిఆర్ఎస్ నాయకులు జరిగిన అవమానం పై ఎందుకు ఖండిచడంలేదని అన్నారు. కేవల్ ఆర్ కు కాంగ్రెస్ పార్టీ ఏ హొదాలో నభావేదిక పైకి పిలుస్తున్నారని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులను గౌరనించాలని ఓడిపోయిన వారికి ఏలా గౌరవ ఇస్తారని అన్నారు. అవినీతి పరులను ప్రోత్సహిస్తూ, అధికారులను బదిలీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎరుకల శివకుమార్ గౌడ్, బోద యాదగిరిరెడ్డి నాయకలు జపాల సుధాకర్, బాల్ రాజ్ శివయ్యగౌడ్ పాల్గొన్నారు.

## పలు దేవాలయాల్లో తొలి ఏకాదశి పూజలు



జన్నారం మండలం విలేఖరి, జన సముద్రం న్యూస్, జూలై 17 జన్నారం మండలంలోని పలు గ్రామాలలో ఉన్న వివిధ దేవాలయాల్లో తొలి ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. తొలి ఏకాదశి పండుగ సందర్భంగా జన్నారం మండలంలోని పోన్కల్ గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాల యంలోని వెంకటేశ్వర స్వామి వారి విగ్రహాన్ని పలు రకాల పూలతో అందంగా అలంకరించారు. అనంతరం స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పలు గ్రామాలలో ఉన్న వివిధ దేవాలయాల్లో కూడా స్వామి, అమ్మవార్లను వేద పండితులు అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు ప్రజలు, స్వామివార్లను దర్శించుకుని పూజలు చేశారు. దీంతో అన్ని గ్రామాలలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.



## నివాళులర్పించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి..

దామరచర్ల మండలం.జులై 17.(జనసముద్రం న్యూస్):కేతావత్ విర్యానాయక్ సేవలు మరువలేని వని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు,దామరచర్ల మండల పరిధిలోని దిలావర్ పూర్ గ్రామంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ వారి తల్లిదండ్రులు అయిన కేతావత్ వీర్యానాయక్,కేతావత్ హషా నాయక్ దంపతుల రెండవ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## పార్టీలు వేరైనా. రైతులంతా ఒకటే

## రుణమాఫీ అయిన రైతులందరూ సంబరాల కు రండి

### భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి



జన సముద్రం న్యూస్ కోహెడ జూలై 17: (కోహెడ ప్రసాదరావు) పార్టీలు వేరైనా రైతులందరూ ఒకటేనని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షులు కవ్వా వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, పార్టీలు వేరైనా రైతులందరూ ఒకటేనని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేసినందుకు తొలుతగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన వెల్లడించారు. రైతుల శ్రేయస్సు దృష్ట్యా ఆ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్వాగతించదగినదని అన్నారు.లక్ష రూపాయల లోపు రుణమాఫీ పొందిన రైతులందరూ పార్టీలకు అతీతంగా సంబరాలు జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మొట్టమొదటిసారిగా లక్ష రూపాయలు మాఫీ అయిన లబ్ధిదారులతో రైతు వేదికల దగ్గర సంబ రాలు నిర్వహించడం జరుగుతుందని, మాఫీ అయిన రైతులు అందరూ కూడా పాల్గొని సంబరాల ను విజయవంతం చేయవలసిందిగా భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షులు కవ్వా వేణుగోపాల్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు మరియు బ్యాంకర్లు మరియు రెవెన్యూ అధికారులు పాల్గొనే అవకాశం ఉందని, కాబట్టి రైతు సోదరులుఅందరూ విజయవంతం చేయాలని ఆయనవిజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధికి దూరంగా శివారు కాలనీలు



జన్నారం మండల్ విలేఖరి, జనసముద్రం న్యూస్, జూలై 17జన్నారం పట్టణంలోని శివారు కాలనీలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయి. దీంతో ఆయా కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జన్నారం మండలంలో నాలుగైదు రోజులుగా భారీ వర్షాలు పడుతున్నాయి. దీంతో మారుమూల శివారు కాలనీలలో ఉన్న రోడ్లు బురదమయంగా మారడంతో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. వేసవికాలంలోనే తమ కాలనీలకు రోడ్లు వేయాలని అధికారులను కోరిన వారు పట్టించుకోలేదని, తాజాగా కురుస్తున్న వర్షాలతో రోడ్లపై గుంతలు ఏర్పడి ఇబ్బందులు పడుకుందామని వారు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వర్షాకాలం తర్వాత తమ కాలనీలకు రోడ్లు వేయాలని ప్రజలు కోరారు.



## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఆర్ఎంపి పిఎంపీలు

మిర్యాలగూడ పట్టణం.జులై 17.(జనసముద్రం న్యూస్):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ఎంపి మరియు పిఎంపి లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ ఇస్తామని ప్రకటించడంతో మిర్యాలగూడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో నియోజకవర్గ ఆర్ఎంపి,పిఎంపి లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు,అనంతరం ఆర్ఎంపి మరియు పిఎంపి సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేశారు,ఇట్టి సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆర్ఎంపి పిఎంపి ల సేవలను గుర్తించి వారికి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు,అలాగే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే వైద్యులకు ప్రత్యేక పారితోషకం ఇవ్వాలని అలాగే ఆర్ఎంపి మరియు పిఎంపీల సమస్యలు ఏమి ఉన్నా వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు మరియు ఆర్ఎంపి,పిఎంపీలు పాల్గొన్నారు.



## తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -టీజేయు జిల్లా అధ్యక్షులు ఎండి.షానూర్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల కోసం 'తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ బాబా ఆధ్వర్యంలో డాక్టర్.సుమంత్ కంటి హాస్పిటల్ సహకారంతో ఈ నెల 21న ఆదివారం రోజున నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వియోగం చేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షానూర్ మాట్లాడుతూ జిల్లా లొ పనిచేస్తున్న జర్నలిస్టులకు ఏదైనా కంటి సమస్యలు ఉన్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలు చేయించుకోవాలని కోరారు.నిర్వహించిన అనంతరం డాక్టర్ సూచన మేరకు కంటి అద్దాలు,మందులు ఉచితంగా ఇవ్వబడునని,సమయం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం1 గంటల వరకు,విజయ్ భార్గవ్ హాస్పటల్ పక్కన,మీనా నగర్,భువనగిరిలో ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ రెహమాన్,జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 19న చలో కలెక్టరేట్

జన్నారం మండలం విలేఖరి, జన సముద్రం న్యూస్, జూలై 17



బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూలై 19న చలో మంచిర్యాల కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎస్.రాజేష్ తెలిపారు. బుధవారం సా యంత్రం జన్నారం మండలంలోని పలు గ్రామాల లో ఉన్న బీడీ కంపెనీలను సందర్శించి అక్కడ పని చేస్తున్న బీడీ కార్మికులతో మాట్లాడారు. ఎన్ని కల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు బీడీ కార్మికులకు రూ.4 వేల పెన్షన్ ఇవ్వాల న్నారు. అలాగే బీడీ కార్మికుల సమస్యలపై 19న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిసు_న్నామని, అందులో అందరూ పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియ న్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## హిందూముస్లిం ఐక్యతకు నిదర్శనం మొహర్రం ..

### దట్టీలు కట్టి కానుకలు సమర్పించిన మాజీ చైర్మన్ బర్రె జహంగీర్

జన సముద్రం యాదాద్రి భువనగిరి ప్రతినిధి :భువనగిరి మున్సిపల్ పట్టణంలోని భార ఇమామ్ పీర్ల ఆశీర్ కానలో మొహరం పండుగ పురస్కరించుకుని పిర్ల ఊరేగింపు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ విచ్చేసి పీర్లకు దట్టీలు కట్టి కానుకలు సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ పీర్ల పండుగ మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలిచే పండుగని హిందూ ముస్లింలు సోదర భావంతో అత్యంత వైభవంగా జరుపుకుంటారని అన్నారు. ఆశర్ కాన కు స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుక పోయి మౌళిక సదుపాయాలకు కృషచేస్తము ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్,హీరేకార్ శ్రీనివాస్,బండారు రవివర్ధన్,పుట్ట గిరీష్ గౌడ్,ఎండి అఖిల్,బోయిని బాలయ్య,బర్రె చిరంజీవి తదితరులు పాల్గొని దట్టి సమర్పించి ప్రార్థనలు చేసారు.

# 50 కోట్లు ఇచ్చిఎమ్మెల్యేలను కొంటున్నారు.

## రైతు వ్యతిరేకి సీఎం రేవంత్ రెడ్డి

## కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకం గా

## ప్రజా ఉద్యమాలు చేయడానికి సిద్ధం గా ఉన్నాం

## జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి



(జనసముద్రం)యాదాద్రి భువనగిరి ప్రతినిధి:–తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఒక్క ఎమ్మెల్యేకు 50 కోట్ల రూపాయలు ఇచ్చి బతిమిలాడి కొనుగోలు చేస్తున్నారని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి తో కలిసి నిర్వహించి, మాట్లాడారు. రేవంత్ రెడ్డి సర్కార్ రైతు రుణమాఫీ రైతుబంధు విషయం అభిప్రాయ సేకరణ పేరుతో నాటకాలు ఆడుతుందని, సాగుచేసిన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు తెలంగాణ అభివృద్ధిని చూస్తూ , పార్టీని పట్టించుకోకపోవడం, చిన్నచిన్న పొరపాట్ల వల్ల ఎన్నికలలో ఓడిపోవడం జరిగిందని, ఎన్నికలలో గెలుపోవటములు సహజమని అన్నారు. కాగా గతంలో బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ఎన్నికలను చేర్చుకొని పొరపాటు చేశామని, అందుకే ప్రజలు జీర్ణించుకోలేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కూడా మేము చేసిన పొరపాటును పునరావృతం చేస్తుందని, వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయగా నెలలో ప్రాంతంలో సీఎం మంత్రులు ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారని, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతు బంధు, రైతు బీమా, ఆసరా , దళిత బంధు, మహాలక్ష్మి తులం బంగారం, అమ్మాయిలకు స్కూటీ, నిరుద్యోగ భృతి, గిరిజన భృతి, తోపాటు ఏ పథకాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని విమర్శించారు. మూసి ప్రక్షాళన కోసం 70000 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి, రైతులకు రైతుబంధు పై ప్రజాప్రతి సేకరణ ఎందుకని, రైతులపై సీఎంకు ప్రేమ ఉందని నిలదీశారు. సీఎం గతంలో ఒక మాట ప్రస్తుతం ఒక మాట సీఎం గతంలో ఒక మాట ప్రస్తుతం ఒక మాట మాట్లాడుతున్న సీఎం పరిపాల కోతలేని వ్యక్తిని ఆయన పరిపాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనియెడల ప్రజాక్షేత్రంలో మోసపూరిత విధానాలపై ప్రత్యక్ష కార్యాచరణ ప్రకటించి, ప్రజా పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గతంలో త్రాగునీరు, కరెంటు ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా లభించేదని ప్రస్తుతం తాగునీరు కూడా సరిగా లభించడం లేదన్నారు. ఇసుక అక్రమ రవాణా ఎమ్మెల్యేలకు ఒక వరంలా మారిందని ఆరోపించారు. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో యాదాద్రి ఫ్లవర్ ప్లాంట్ కు ఒక రోజుకు 50 లారీల చొప్పునని పర్మిషన్ తీసుకొని, మిగతా 300 లారీలను హైదరాబాద్కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో క్రైమ్ రేటు పెరిగిందని, ప్రభుత్వ యంత్రాంగం ఏం చేస్తుందని ప్రశ్నించారు. పది సంవత్సరాల లోపు రెండు క్రైమ్ రేటు ఇప్పుడు ఎలా పెరిగిందని , సెక్రటేరియట్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 10:30 కు పోతే ఎవరూ రాలేదని, 11:30 వరకు కూడా కేవలం 15% మాత్రం మనదే వచ్చారని, ప్రభుత్వ అసమర్థత కారణంగా ప్రభుత్వ యంత్రాగం పనిచేయడం లేదని ఆరోపించారు. పరిపాలన చేతగాని అసమర్థులని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జడల అమరేందర్ గౌడ్, కొలుపుల అమరేందర్, సుదగాని హరి శంకర్, కల్లూరి రామచంద్ర రెడ్డి, కంచి మల్లయ్య, ఎనబోయిన ఆంజనేయులు, ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, పటికం లక్ష్మీనారాయణ, ఇట్టబోయిన గోపాల్, తాడెం రాజశేఖర్ తాడూరి బిక్షపతి లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్న బీఆరెస్ నాయకులపై క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలి.

### శంతన్ రామరాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు.



మహబూబాబాద్. జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 17 ప్రభుత్వ పథకాలను హేళన చేస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టించి సమాజంలో ఆశాంతులు సృష్టిస్తున్న బీఆరెస్ నాయకులపై క్రిమినల్ కేసులు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు పోలీసులను కోరారు.రైతు రుణమాఫీతో పాటు ప్రభుత్వంపై అసత్యారోపణలు చేస్తూ కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతున్న బీఆరెస్ నాయకులపై శంతన్ రామరాజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసాడు. ఈసందర్బంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ పదేండ్లు అధికారంలో వున్న బీఆరెస్ పార్టీ నేతలు అధికారం కోల్పోయిన కడుపు మంటతో రాష్ట్రంలో అలజడులు సృష్టుస్తున్నారన్నారు. పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా పరీక్షలు సైతం సక్రమంగా నిర్వహించలేని బీఆరెస్ నేతలకు ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. ప్రతి రోజూ ప్రభుత్వంపై విషం కక్కుతున్న కేటీఆర్, హరీష్ రావులు తమఓటమిపై పోస్టుమార్టం చేసుకుంటే మంచిదని ఎద్దేవా చేసాడు. పొద్దున లేసింది మొదలు ప్రభుత్వాన్ని పడగొడతాం అంటూ రేవంత్ రెడ్డిపై కారుకూతలు కూస్తున్న బీఆరెస్ నేతల్లారా మీరు 'కూలగొడితే కూలి పోవడానికి ఇది వరంగల్ సెంట్రల్ జైలు కాదు.. ఐదుకోట్ల ప్రజల గుండె చప్పుడు" అని సవాల్ విసిరారు. పదేండ్లు మీనిరంకుశ పాలనలో వున్న ప్రజలు ఇప్పుడు పచ్చగా ఉంటే చూసి ఓర్చుకోలేక జనం మధ్య చిచ్చుపెట్టి విద్యార్థులను, నిరుద్యోగులను, రైతులను రెచ్చ గొడుతున్నారని ఆగ్రహం వెళ్ళగక్కారు. ఆరు గ్యారంటీలను అపహాస్యం చేస్తున్న మీరు పదేండ్లు ప్రజలకేంచేశారో చెప్పాలని నిలదీశారు. మిగులు బడ్జెట్తో మొదలైన తెలంగాణ ప్రస్థానాన్ని అప్పుల కుంపటిగా మార్చి అవినీతి పాలన చేసిన మీ బ్రతుకులకు జైళ్ళే సరైనవని దుయ్యబట్టారు. మీరు చేసిన కరంటు దోపిడీకి శిక్ష తప్పదని అన్నారు. రైతు రుణమాఫీపై పిచ్చి కుక్కలు మొరిగినట్లు మొరుగుతున్న బీఆరెస్ నాయకులను ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో చికిత్స చేయించాలన్నారు. మీరు చేసిన అరాచకాని పరాకాష్ట మీ ఓటమే అనే విషయాన్ని మర్చి పోయారన్నారు. తెలంగాణ ప్రజల సంతోషాన్ని కల్లుండి చూడలేని, చెవులుండి వినలేని, నోరుండీ మాట్లాడలేని మిమ్మల్ని చూస్తుంటే జాలేస్తుందని అన్నారు. ఇకనైనా సోయి తెచ్చుకొని ప్రభుత్వంపై కుట్రలు కుతంత్రాలు నిందలు ఆపాలని లేకుంటే జనం చేతుల్లో పచ్చడి కావడం ఖాయమన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ రాములు నాయక్, నారాయణ్ సింగ్, గంద్రాతి మల్లేష్, గుంజే హన్మంతు, బొల్లు రాజు, రాము, కొండి సాయికిరణ్, రామరాజు ఉపేందర్, రావిశెట్టి చంద్రశేఖర్, ప్రవీణ్ రామరాజు పాల్గొన్నారు.

## కోహెడలో వీదీ కుక్కల స్వైర విహారం

### -భయాందోళనకు గురవుతున్న ప్రజలు చిన్నారులు విద్యార్థులు

### నియంత్రణ చర్యలు చేపట్టండి

### -బిజెపి కోహెడ మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం



జన సముద్రం న్యూస్ కోహెడ జూలై 17: (కోహెడ ప్రసాదరావు)సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో వీధి కుక్కల సైర విహారం పెరిగిపోయిందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని మండల బిజెపి అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వీధి కుక్కల దాడిలో చిన్నారులు మృతి చెందుతున్న సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో కోహెడలో సైతం గతంలో దాడి సంఘటనలు జరిగిన నేపథ్యంలో నియంత్రణ చర్యలను చేపట్టాలని ఆయన కోరారు. జంతువుల పట్ల ప్రేమ సానుభూతి మానవత దృక్పథం ఉన్నప్పటికీ తరుచూ స్కూల్ పిల్లలపై బాటసారులపై కుక్కలు దాడిచేస్తూ, గాయపరుస్తున్న నేపథ్యంలో తప్పనిసరి పరిస్థితుల్లో వీటి నియంత్రణ అవసరమని ఆయన అన్నారు. వీధుల్లో నిర్భయంగా నడిచే అవకాశం లేకుండా పోయిందని ఆయన ఉదయం పూట మార్నింగ్ వరకు వెళ్లే వారు కుక్కల పెడితే మానుకుంటున్నారని అన్నారు. బెత్తం చేత పట్టుకొని ఇదే బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. గతంలో ఒక చిన్నారి పాల కోసం పాల కేంద్రానికి వెళు తుండగా కుక్కలు వెంట పడడంతో ఆ దారిలో వెళుతున్న వ్యక్తి చూడటం వల్ల కుక్కలను తరమడంతో ఆమె ప్రాణాలను కాపాడారని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతము కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సహితం గట్టి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని అన్నారు. ప్రభుత్వ అధికారులకు కుక్కల భారీ నుండి కాపాడేందుకు నియంత్రణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము కోహెడ రహదారులపై సందులల్లో ఎక్కడ చూసిన గుంపులు గుంపులుగా కుక్కలు ఉండి భయాందోళనకు గురిచేస్తున్న పరిస్థితుల్లో జంతు యాక్ట్ ఉన్నప్పటికీ ప్రత్యమ్మయా మార్గాలు అన్వేషించైనా కుక్కల భారీ నుండి కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.



## చిత్తడి గా మారిన ముస్లీం కాలనీ లో వీధి రోడ్లు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జులై 17, మధిర ముస్లిం కాలనీలో అక్కడ పౌరుల విన్నపం కాలనీలో రోడ్లు చిత్తడి చిత్తడిగా ఉండి మాకు రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉంది అంతేకాక ఇక్కడ గుబురు చెట్లతో విషపురుగులతో భయం భయంగా బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వస్తుంది అంతేకాక రేత్రి పూట వీధి దీపాలు వెలగక 2 నెలలు ఆగుచున్నవి. వెలగని లైట్స్ వేసి వెళ్లినారు తిరిగి చూడలేదు. ముస్లిం కాలనీ నీ మున్సిపాలిటీ వారు చాలా నిర్లక్ష్యంగా చూస్తున్నారు స్లమ్ ఏరియా లొ మెదట చూడాలి. కానీ సిమెంట్ రోడ్లు అన్నివసతులున్న చూడటం కాదు. మా ఏరియా లో చూడాలని మున్సిపాలిటీ వారికీ విజ్ఞప్తి.



## భూమి పూజ చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు..

### 21 ఫీట్ల శ్రీ ఆంజనేయస్వామి విగ్రహానికి భూమి పూజ..

జనసముద్రం యదాద్రి భువనగిరి ప్రతినిధి:ుశ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో శ్రీ ఆంజనేయ స్వామి 21 ఫీట్ల విగ్రహాన్ని ప్రతిష్టించడానికి బుధవారం విగ్రహ దాత ఊటుకూరి నాగమణి భాస్కర్ ల చేతుల మీదుగా భూమి పూజ చేశారు.ఈ పూజా కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ తాడురు చంద్రయ్య దొంత లక్ష్మణ్ తాడురు కృష్ణయ్య ఆలయ మాజీ చైర్మన్ తాడే%శీ% రాజశేఖర్ స్థానిక కౌన్సిలర్ వడిచెర్ల లక్ష్మి కృష్ణ మల్లికార్జున్ సంతోష్ కుమార్ మాజీ కౌన్సిలర్స్ తాడూరు బిక్షపతి తాడూరు నరసింహ నరాల శంకర్ తాడూరు మల్లేష్ గారు మనీష్ తాడురు కుమార్ లింగచారి పల్వాటి రామాంజనేయులు కలకొండ రాము మహేశ్ ఆలయ అర్చకులు మణిశర్మ వెంకటేశ్వర్లు మాటురీ శ్రీను పాల్గొన్నారు.



## త్యాగాలకు ప్రతీక మొహర్రం

జన సముద్రం యాదాద్రి భువనగిరి ప్రతినిధి,:–భువనగిరి షియా ముస్లిం సంఘం ఆధ్వర్యం లో బుధవారం మొహర్రం 10వ రోజు అశూరా పురస్కరించుకుని మాతం ప్రదర్శన నిర్వహించడం జరిగింది ముహమ్మద్ ప్రవక్త మనువడు ఇమాం హుస్సేన్ బలిదానాన్ని స్మరిస్తూ మాతం ప్రదర్శన పట్టణంలో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తాం. బుధవారం మధ్యాహ్న జంప్ ఖానా గూడెం లోని హజ్రత్ అబ్బాస్ పీర్ల చావడి నుంచి ఖాజీ మోహిల్లా బీబీ కా ఆలం ఆశూర్ ఖానా వరకు, ప్రదర్శన ను మున్సిపల్ చైర్మన్ పోతాంశెట్టి వెంకటేశ్వర్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ గార్లు ప్రారంభించడం జరిగింది అలాగే ఇదే రోజు రాత్రి 8 గంటలకు హైదరాబాద్ చౌరస్తాలోని కార్బలా మైదానం (సోయే పీర్ దర్గా) నుంచి దర్గా కమాన్ వద్ద ఉన్న షహజాదే ఖాసిం పీర్ల చావడి వరకు మాతం ప్రదర్శన కొనసాగనుంది. ఈ మాతం ప్రదర్శనలో షియా ముస్లిం యువత కత్తులతో ఎదను బాదుకుంటూ ఇమామ్ హుస్సేన్ బలిదానాన్ని స్మరిస్తూ రక్తం చిందిస్తారు. షియా ముస్లిం మత పెద్ద హాశిమ్ ఆరిఫ్ ధార్మిక సందేశం ఇవ్వనున్నారు. నోహా , పటిస్తూ ఈ ప్రదర్శన కొనసాగనుంది. ఆయా కార్యక్రమాల్లో ముఖ్య అతిగా మున్సిపల్ చైర్మన్ పోతాంశెట్టి వెంకటేశ్వర్లు మరియు ముస్లిం సంఘం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ రజా హుస్సేన్, కార్యదర్శి కల్బే హుస్సేన్, ప్రతినిధులు లాయక్ అలి, తఖీ హుస్సేన్, హైదర్ అలి, అస్గర్ అహ్మద్, సజ్జాద్ హుస్సేన్, అఘా మహేది, అద్నాన్ పాల్గొన నున్నారు. సయ్యద్ రజా హుస్సేన్ షియా ముస్లిం సంఘం అధ్యక్షుడు యాదాద్రి భువనగిరి

# మా నాన్నను కాపాడిన.. "లోకేష్ సార్ కి"... దండాలు సారు

**మంత్రి నారా లోకేష్ చొరవతో ఎడారి దేశం నుండి శివ వచ్చేశాడు.**

**మంత్రి నారా లోకేష్ చొరవతో... కువైట్ నుండి.. వాల్మీకి పురానికి తిరిగి వచ్చిన శివ.**

**నాకు ప్రాణ బిక్ష పెట్టిన, నారా లోకేష్ గారికి.. నేను నా కుటుంబ సభ్యులు రుణపడి ఉన్నాము అంటున్న శివ కుటుంబ సభ్యులు**









లోకేష్ గారు నాకు ప్రాణ బిక్ష పెట్టి నా వాళ్ళ దగ్గరకు నన్ను చేర్చాడు ఆ నారా లోకేష్ గారికి మేము ఎప్పుడూ రుణపడి ఉంటాము అంటూ తాను తన కుటుంబ సభ్యులు చెప్పుకొస్తున్నారు.

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 17 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం లోకువైట్ బాధితుడు శివ స్వగ్రామం అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం చింతపర్తి గ్రామం కి తను ఇంటికి చేరుకున్నారు. బతుకుదెరువు కోసం కువైట్ వచ్చిన తాను అష్టకష్టాలు పడుతున్నానని, కాపాడాలంటూ ఇటీవల ఆయన ఓ వీడియో ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో స్పందించిన మంత్రి నారా లోకేష్ శివను క్షేమంగా రాష్ట్రానికి తీసుకొచ్చారు. తాను కువైట్ లో ఎడారిలో గొర్రెలు కాపరుగాను, పావురాళ్లు, కుక్కలకు, ఆహారం వేస్తూ చూసుకోవాలని.. ఎడారిలో వదిలి వెళ్లారని ఆ ఇసుక ప్రాంతంలో పాములు తేళ్లు ఉన్నాయని నాకు ఈజా ఇచ్చేటప్పుడు ఒక పని చెప్పి నన్ను ఈ ఎడారిలో వేశారు.. చూస్తే చూసినంత దూరం ఒక చెట్టు గాని. ఒక మనిషి గాని. ఉందరు మా సేటు కూడా మూడు రోజులకొక్కతూరి వచ్చి పోతూ ఉంటారు అయినను నీవు తిన్నావా లేదా నీవు తినడానికి ఆహార సామగ్రి ఉందా... లేదా అని కూడా అడగకుండా పనిచేపిచ్చుకుంటూ... పనిచేయాలంటూ... ఒత్తిడి చేసి పోయేవాడు. అందువలన నేను అక్కడ ఉండలేక నేను చనిపోతానేమో అని నాకు భయం పుట్టి నా పిల్లలు ఇద్దరు నా భార్య చూసుకునే దిక్కులేరని నేను ఫేస్బుక్ ద్వారా ప్రపంచానికి తెలియజేయడమైనది. అది చూసి ఆ మహానుభావుడు నారా

# ఏపీఎండిసి విద్యాసంస్థ విద్యార్థులకు సేఫ్టీ లేని స్కూల్ బస్సులు

**పొంతన లేని సమాధానం చెబుతున్న ఏవో ప్రిన్సిపాల్ రేవతి..**

**అది మా పరిధి కాదు కాంట్రాక్టర్ చంద్ర రెడ్డి ది అంటున్న ఏవో ప్రిన్సిపాల్ రేవతి**

**స్కూలు మరియు పిల్లలు యొక్క భద్రత... స్కూల్ యాజమాన్యనద..? లేక కాంట్రాక్టర్ ద..?? మీరే చెప్పండి సిపిఓ గారు....??**














అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 17 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం మంగంపేట ఏపీఎండిసి కార్పొరేషన్ లోని ఏపీఎండిసి విద్యాసంస్థ లో విద్యార్థులు యొక్క భద్రత గాని ఆ స్కూలుకు ఉపయోగిస్తున్న స్కూల్ బస్సులైతేనేమి ఫుడ్ మెనూ పాటించకుండా చేయడం అయితేనేమి హాజరైన పిల్లల కన్నా ఎక్కువ మందిని రాసుకొని బిల్లులు పాస్ చేసుకోవడంలో అయితే నేమి చెప్పుకుంటూ పోతూ ఉంటే చాలానే ఉంది... వివరాల్లేకి వెళితే:–ఏపీఎండిసి విద్యాసంస్థ మంగంపేట స్కూల్ బస్సులకి ఏ విధంగా పర్మిషన్ ఇచ్చారు.. పిల్లలు యొక్క భద్రత ఉందో, లేదో, చెక్ చేయకుండానే స్కూల్ బస్సుల్ని చంద్రారెడ్డి అనే కాంటాక్ట్ ద్వారా నియమించుకోవడం జరిగినది.. ఏ ఒక్క బస్సుకు కానీ పిల్లలు యొక్క సేఫ్టీ లేదు.. కిటికీలు వద్ద మెస్ బిగించడం లేదు. బస్సులో ఏదన్నా మంటలు చెల్లరేగితే ఫైర్ బాల్స్ గాని ఫైర్ సిలిండర్ గాని మెడికల్ కిట్టి గానీ ఏమీ లేవు. ఇటువంటి సేఫ్టీ లేని బస్సులునే పెట్టి ఎల్కేజీ పిల్లలనుంచి టెన్త్ క్లాస్ వరకు ఆ వాహనాల్లో స్కూలుకు పంపిచ్చుకుంటూ ఉన్న తల్లిదండ్రులు బాధపడుతూ చెప్పుకొచ్చారు.. అంతేకాక ఇప్పటికీ మూడు మూడు తూర్లు స్కూల్ వ్యాన్ లు యాక్సిడెంట్ అవడం జరిగినది. కానీ ఎటువంటి విద్యార్థి కూడా చిన్న పొరపాటు జరగకుండా ఉండడం ఆ దేవుని దయ అంటున్న విద్యార్థి తల్లిదండ్రులు... అంతేకాక స్కూల్ వెహికల్స్ గురించి సేఫ్టీ గురించి ఏవో మరియు ప్రిన్సిపాల్ రేవతి నీ ప్రశ్నించగా అది మాకు సంబంధం లేదు అంతా బస్ కాంట్రాక్టర్ చంద్ర రెడ్డి చూసుకుంటారు అని చెప్పడం జరిగినది. స్కూల్ పిల్లలు సేఫ్టీ గురించి అడిగితే పొంతన లేని సమాధానాలు చెపుతూ కాంట్రాక్టర్ చంద్రారెడ్డి చూసుకుంటాడు అనడంలో ఎంత మాత్రం పిల్లలు యొక్క భద్రత ఉందో తల్లిదండ్రులు ఆలోచించాలి.. పిల్లలకు ఏమన్నా జరిగితే మిమ్మల్ని అడుగుతారా లేక కాంట్రాక్టు చంద్రారెడ్డిని అడుగుతారు. అని ప్రశ్నించగా ఆ విషయం నా పరిధి కాదు సిపిఓ అని అడగండి అని సమాధానం చెప్పడం... ఈ విధంగా చెప్పడం ఏపీఎండీసీ విద్యాసంస్థలోని ఏవో అండ్ ప్రిన్సిపాల్ రేవతి మేడంకి చెల్లు...అంతేకాక ఆ స్కూల్ బస్సులకి ఫిట్నెస్ సర్టిఫికెట్, ఫైరింగ్ ఆఫీసర్ ఏ విధంగా ఇచ్చాడో మరియు ఆ బస్సుల్లో ఫైర్ బాల్స్ గాని, ఫైర్ సిలిండర్ గాని, మెడికల్ కిట్ గాని, ఏమీ లేవు ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కతూరి డ్రైవర్ల యొక్క ఫిట్నెస్ చెక్ చేయించాలి కానీ ఆ సర్టిఫికెట్ కూడా లేదు 25 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు లోపు ఉన్న డ్రైవర్లకు మాత్రమే స్కూల్ బస్సులు నడపడానికి గవర్నమెంట్ పర్మిషన్ ఇచ్చినది. కానీ ఈ విద్యాసంస్థలు మాత్రం 50 ఏళ్ల పైబడిన వారిని కూడా డ్రైవర్లుగా పెట్టుకోవడం ఎంత మాత్రం సబబు ప్రజలు విద్యాసంస్థ మేనేజ్మెంట్ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఆలోచించవలసిన విషయం ఎంతైనా ఉందని ప్రజలు చెప్పు కూస్తున్నారు. మరొక విషయం:– ఆ స్కూలు యొక్క భోజనం (ఫుడ్) విషయం మరొక సంచికలో విడుదల కానున్నది అంతవరకు వేచి చూద్దాం...

# వల్మీక వెంకన్న ఆలయానికి దాతల సహకారం



గోకవరం జన సముద్రం న్యూస్ జూలై.17. గోకవరం మండలంలోని గుమ్మళ్ళదొడ్డిలోని ప్రసిద్ధ మహాలక్ష్మి సమేత వల్మీక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు తెల్లవారుఝము నుండి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, స్వామి వారిని దర్శించుకున్నారు. దాతల సహకారం గోకవరం గ్రామానికి చెందిన బత్తుల సూరన్న కుటుంబ సభ్యుల సహకారంతో ఆలయ ప్రాకారం లోపల షెడ్డు నిర్మాణానికి రూ. 51,116/– అందజేశారు. ఈ సందర్భంగా దాత బత్తుల సూరన్న మాట్లాడుతూ, ఆలయంలో భక్తుల సౌకర్యం కోసం, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో తమ వంతు సహకారం అందజేసినట్లు తెలిపారు.ఐఓసీల్ సౌజన్యంతో బోరు ఏర్పాటు గుమ్మళ్ళదొడ్డిలో ఉన్న ఐఓసీల్ టెర్మినల్ యాజమాన్యం సహకారంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల దాహార్తిని తీర్చుటకు మంచినీటి బోరుని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ భక్తులు అభినందించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పులగం కృష్ణ ప్రసాద్, వెంకటేశ్వరరావు, నర్సింహారావు, గ్రామ సర్పంచ్ శరకణం రామలక్ష్మి, మురళీ కృష్ణ, తిరుమల మల్లిఖార్జున్, అబ్బిరెడ్డి చిన్ని, తిరుమల అబ్బు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జులై.17.ప్రజలందరూ చైతన్యవంతులై ఐ లవ్ గుడివాడ....ఐ లవ్ మై హోమ్ ఇది అందరి నినాదం కావాలని కోరుకుంటున్నసీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేస్తూ..... ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కామెంట్స్ డెంగ్యూ మహమ్మారి బారిన పడకుండా ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి. డెంగ్యూను తేలిగ్గా తీసుకోవద్దు.... వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే హాస్పిటల్ కు వెళ్లాలి. డెంగ్యూ వ్యాపించకుండా ఉండడానికి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ రకాల చర్యలను ఇప్పటికే ప్రారంభించాం. సంబంధిత శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి అన్ని రకాల చర్యలు చేపట్టాం. పరిసరాల పరిశుభ్రత మరియు వర్షపు నీరు నిలవకుండా శానిటేషన్ సిబ్బంది చేస్తున్న కృషిలో.. ప్రజలు కూడా భాగస్వా మ్యులై తమ వంతు సహకారం అందించాలి. గుడివాడ, నియోజకవర్గంలోని గ్రామాలు శుభ్రంగా ఉండాలని నా ఆకాంక్ష.ప్రజలందరూ కూడా చైతన్యవంతులై మన పరిసరాను పరిశుభ్రంగ ఉంచుకోవాలి. మన ఇళ్ల పరిసరాల్లో చెత్త పడేయ వద్దని.... ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నాను. కొత్తనీరు వచ్చిన దృష్ట్యా ప్రజలందరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచిస్తున్న.

## నేడు పాపన్నపేటకు మెదక్ ఎమ్మెల్యే రాక



జనసముద్రంన్యూస్,జూలై 17, (పాపన్నపేట)


పాపన్నపేట మండల పరిధిలోని బాచారం గ్రామానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ బాచారం గ్రామానికి రానున్నారు నలుగురు మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆర్థిక సహాయం అందిస్తా మని ప్రకటించారు ఈ మేరకు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను కలిసి ఆర్థిక సహాయం అందజే యనున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు



## ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రోహిత్

జన సముద్రం న్యూస్, జూలై 17, (పాపన్నపేట )

పాపన్నపేట మండల పరిధిలోని చిత్రయాల గ్రామంలోని చౌరస్తాలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఏర్పాటు చేసిన బుధవారం మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొత్త ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి గోవిందు నాయక్ తదితరులు పాల్గొన్నారు




## క్రమశిక్షణకు... నీతికి.. నిజాయితీకి... మరో పేరు ఐ ఆర్ ఎస్ అధికారి వెంకయ్య చౌదరి

**టీటీడీ జేఈవో గా బాధ్యతలు స్వీకరించిన.. "చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి"**

**మునుపు టిడిపి గవర్నమెంట్ లో.. "ఏపిఎండిసి విద్య సంస్థ" స్థాపికర్త ఈ వెంకయ్య చౌదరి**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 17 జనసముద్రం న్యూస్తిరుమల తిరుపతి దేవస్థానంటీటీడీ జేఈవోగా వెంకయ్య చౌదరి నియామకం.. ఇతను వెంకయ్య చౌదరి 2005 బ్యాచ్ ఐఆర్ఎస్ అధికారి.. మూడేళ్ల పాటు డిప్యూటేషన్ పై తిరుమల జేఈవోగా పనిచేయనున్న వెంకయ్య చౌదరి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం.గతంలో వెంకయ్య చౌదరి ఆంధ్ర ప్రదేశ్ మంగంపేట ఏపీఎండిసి... ఏపీ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ చైర్మన్, ఎం.డీ గా బాధ్యతలు నిర్వహించారు. నీతికి నిజాయితీకి మంచి మనసున్న వ్యక్తి ఈ వెంకయ్య చౌదరి...

## కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు నితిన్ గడ్గరి గారికి ఘన స్వాగతం

**పుష్ప గుచ్చాలు అందజేసిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 17 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణంలోని చిప్పిలి గ్రౌండ్ కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు నితిన్ గడ్గరి మదనపల్లి పర్యటన సందర్భంగా బుధవారం మదనపల్లె పట్టణంలోని చిప్పిలి గ్రౌండ్ నందు ఏర్పాటుచేసిన హెలిపాడ్ కు మధ్యాహ్నం 2.45 గంటలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్యులకు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, తదితరులు కేంద్రమంత్రివర్యులకు పుష్ప గుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం చిప్పిలి హెలిప్యాడ్ నుండి మదనపల్లెలోని సత్సంగ్ ఫౌండేషన్ కు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి గారు బయల్దేరి వెళ్లారు



## పట్టణంలోని 10,30వ వార్డు లలో డ్రైనేజీ సమస్యను పరిశీలించిన కొమెర

జనసముద్రంన్యూస్, జులై 17, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్.

మాచర్ల పట్టణం లోని 10వ వార్డు మరియు 30వ వార్డు లలో డ్రైనేజీ (మురికి కాలువ) అస్తవ్యస్తంగా తయారైందని ,ఆ వార్డులలో నివసిస్తున్న ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. విషయం తెలుసుకున్న మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు వారి వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పై అధికారుల వద్దకు ఈ విషయాన్నీ తీసుకొని వెళ్లి త్వరలోనే సమస్యను పరిష్కారిస్తానని చెప్పడం జరిగింది. ఆయన వెంట పలువురు టీడీపీ కార్యకర్తలు ఉన్నారు.



## భక్తులతో కిటకిటలాడిన ఎత్తిపోతల పుణ్యక్షేత్రం



జనసముద్రంన్యూస్, జులై 17, పల్నాడు జిల్లా, మాచర్ల రూరల్.

తొలి ఏకాదశి పర్వదినం కావటంతో ఎత్తిపోతల పుణ్యక్షేత్రం కు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. తాళ్ళపల్లి సర్పంచ్ పసుపులేటి బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ సన్నిధిలో భక్తులు పొంగళ్ళు చేసి స్వామి వారికి నైవేద్యంగా సమర్పించడం జరిగింది. దత్తాత్రేయ స్వామి వారి ఆలయం, రంగనాయకుల స్వామి వారి ఆలయం భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఏపీడబ్ల్యూజే శ్రీరామ్మూర్తి గారు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. తాళ్ళపల్లి సర్పంచ్ పసుపులేటి బ్రహ్మనాయుడు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పరిశీలిస్తూ సిబ్బంది కి తగు సూచనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు రావటంతో కాసేపు ట్రాఫిక్ జామ్ అయ్యింది. పోలీసు వారు తక్షణమే స్పందించి ట్రాఫిక్ ని క్రమబద్ధీకరించారు. అయితే చూడటానికి వాటర్ ఫాల్స్ ప్రవాహం లేకపోవటంతో భక్తులు కొంత నిరాశ చెందారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు యం.ధారూ నాయక్ మరియు తాళ్ళపల్లి గ్రామ నాయకులు బట్టు సత్యనారాయణ,పగడాల నాగేశ్వరరావు,బట్టు నరసింహారావు,నుండి పెద్ది రాజు, వెంకటేష్ నాయక్, ఈవో సాంబయ్య, దేవస్థానం పూజారులు, అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు చుండూరు నరసింహారావు, ఓరుగంటి జయప్రకాష్ రెడ్డి,పుట్టా బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం18,జూలై,2024

# బిఆర్ఎస్ నేత ఆర్ధిక సహాయం





జనసముద్రం న్యూస్, జూలై 17, (పాపన్నపేట )
పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు డప్పు శేఖర్ తండ్రి దుర్గయ్య మరణించిన విషయం తెలుసుకొని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కాంటారెడ్డి తిరుపతి రెడ్డి ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు పేద కుటుంబానికి తన వంతుగా అంత్యక్రియలకు రూ. 5వేలు ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ తాజా మాజీ ఆరెపల్లి యూసఫ్ పేట సర్పంచ్ దావుల శ్రీనాథ్ రావు దాసయ్య తదితరులు పాల్గొన్నారు

# మొహర్రం వేడుకల్లో పాల్గొన్న పొట్టోల శ్యామ్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా
జూలై. 17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాఘవపురం గ్రామంలో నిర్వహిస్తున్న మొహర్రం పర్వదిన వేడుకల్లో బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీర్లకు దట్టి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# రంగాపూర్ లోని ఎస్సార్ ట్రేడర్స్ మిల్లులో టాస్క్ ఫోర్స్ సివిల్ సప్లై అధికారుల దాడులు.



జనసముద్రం ప్రతినిధి కరీంనగర్,జూలై. 17:
కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం రంగాపూర్ గ్రామంలోని ఎస్సార్ ట్రేడర్స్ మిల్లులో టాస్కోర్స్, సివిల్ సప్లై అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. సుమారు రెండు గంటలపాటు రైస్ మిల్లులో తనిఖీలు నిర్వహించగా ప్రభుత్వం సీఎంఆర్ కింద ఇచ్చిన ధాన్యాన్ని సదరు రైస్ మిల్లు యజమాని పక్కదారి పట్టించినట్లు టాస్క్ ఫోర్స్ సివిల్ సప్లై అధికారులు గుర్తించారు. ప్రభుత్వానికి బాకీ ఉన్న ధాన్యం 14,805 క్వింటాళ్ల ధాన్యం వ్యత్యాసం ఉందని అధికారులు గుర్తించి కేసు నమోదు చేసేందుకు రంగం సిద్ధం చేయగా, బాకీ ఉన్న ధాన్యానికి డబ్బులు లేదా ధాన్యం ఇస్తామని లిఖితపూర్వకంగా ఎస్సార్ ట్రేడర్స్ రైస్ మిల్ ఓనర్ బొబ్బల రాజిరెడ్డి అధికారులకు రాసి ఇవ్వడంతో అధికారులు కొంత గడువు ఇచ్చి వెళ్లారు. ఏది ఏమైనప్పటికీ హుజురాబాద్ పట్టణంలో పలువురు రైస్ మిల్లు యజమానులు సీఎంఆర్ ధాన్యాన్ని యదేచ్ఛగా సొంతానికి వాడుకొని కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుని, తిరిగి ప్రభుత్వానికి బియ్యంగా లేవీ ఇవ్వకుండా కోట్లాది రూపాయలు కాజేయడం గత కొన్నేళ్లుగా అలవాటుగా మారింది. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటే గాని భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి సంఘటనలుపునరావృతంకావనిపలువురుభావిస్తున్నారు

# సేవాలాల్ సేన కొత్తగూడ మండల అధ్యక్షులు గా బోడ సుమన్ నాయక్ నియామకం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ జూలై 17
నేడు మానుకోట లో సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్ గుగులోత్ నందులాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో అతిధులుగా పాల్గొన్న రాష్ట్ర కన్వీనర్ సేవాలాల్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ నూతన కమిటీ లో భాగంగా నేడు మానుకోట జిల్లా లోని కొత్తగుడ మండల అధ్యక్షులుగా కార్లయి కి చెందిన బోడ సుమన్ నాయక్ ను నియమిస్తూ నియామక పదం అందజేశారుత్వరలో జిల్లాలోని 18 మండలాల్లో నూతన కమిటీలనునియమిస్తున్నట్లు పేర్కొన్నారు .
ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధరావత్ మోతిలాల్ నాయక్ ,జిల్లా నాయకులు మాలోత్ సురేష్ నాయక్ ,బోడ సుమన్ నాయక్ కేసముద్రం మండల అధ్యక్షులు బాణోత్ నరేందర్ నాయక్, బోడా నవీన్ నాయక్ పాల్గొన్నారు



# మృతుని కుటుంబానికి ఆర్ధిక సాయం అందజేసిన తంగేళ్లపల్లి రమేష్





ఎల్కతుర్తి జులై 17 జనసముద్రం న్యూస్)
ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఇటీవల ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని పొన్నం యువసేన కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.
అలాగే ఇటీవల అనారోగ్యానికి గురై బాధపడుతున్న కరుణాకర్ కుటుంబాన్ని పరామర్శించి వారికి తన వంతు సహాయంగా 2000 రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్తులో తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్, గోడిశాల అర్జున్ గౌడ్, గోడిశాల రాజయ్య,అంబాల స్వామి, జనగాని సురేష్, ప్రదీప్, రజక సంఘం అధ్యక్షుడు తంగళ్ళపల్లి రాజు, సల్మాన్, తంగళ్ళపల్లి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొహర్రం పండుగ సందర్భంగా దట్టి సమర్పించిన అనిల్

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై. 17,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రంన్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామంలో పీర్ల(మొహర్రం) పండుగ కుల మతాలకు అతీతంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.ఈ సందర్భంగా మదర్ సాబ్ దర్గా వద్ద నిలబెట్టిన హసేన్,హుస్సేన్ పీర్లకు దట్టి సమర్పించి ఎస్డి సికేందర్ అలీని సన్మానించిన యువజన నాయకుడు కొలిచెలిమ అనిల్ కుమార్.ఈ కార్యక్రమంలో ఎస్డి శానూర్ అలీ,ఎస్డి సజిత్ అలీ,ఎస్డి ముజాహిద్ అలీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రోడ్డు.భద్రత.నియమాలను పాటించాలి:గూడూరు:-సీఐ.బాబురావు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 17
వ్యాపారస్తులు డ్రైనేజ్ కాలువపై నిర్మించిన రేకుల షెడ్లు, నేమ్ బోర్డులు తొలగింపు కు కసరత్తు ప్రారంభం.. పలువురు దుకాణా యజమానులకు నోటీసులు జారీ.. జాతీయ రహదారిపై బారికేట్లు ఏర్పాటు..
గూడూరు: గూడూరులో రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని గూడూరు సీఐ బాబురావు గారు సూచించారు. గూడూరు – మహబూబాబాద్, గూడూరు– నర్సంపేట 365 జాతీయ రహదారిపై బుధవారం గూడూరు పోలీసులు బారికేట్లను ఏర్పాటు చేశారు. పలు దుకాణాల యజమానులకు నోటీసులు అందజేశారు.



ఈ సందర్భంగా గూడూరు సిఐ బాబురావు గారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా డ్రైనేజ్ కాలువలపై నిర్మించిన రేకుల షెడ్లు, నేమ్ బోర్డులను తొలగించాలని తెలిపారు. ఇప్పటికే పలు దుకాణాల యజమానులకు చెప్పడంతోపాటు నోటీసులు కూడా జారీ చేసినట్లు స్పష్టం చేశారు. నిబంధనలు పాటించని దుకాణాల యజమానులపై చర్యలు తీసుకోవడం తప్పదన్నారు. రద్దీగా ఉండే ప్రాంతాలను గుర్తించి బారికేట్లను కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న నేపథ్యంలో ముందస్తుగా ఈ చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలకు తావివ్వకుండా, సురక్షిత ప్రయాణం జరిగేందుకు గూడూరు ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. వారి వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా మల్కాజిగిరిలో అక్రమ కట్టడాలు: అటువైపు కన్నెత్తి కూడా చూడని టౌన్ ప్లానింగ్ అధికారులు..

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ జూలై 17:
కంచె చేను మేసిన చందాగా అక్రమ కట్టడాలను అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులే, లంచాలకు ఎగబడి మల్కాజిగిరిలో విచ్చలవిడిగా అక్రమ కట్టడాలు జరుగుతున్న, ఏ ఒక్క అక్రమ కట్టడాన్ని అడ్డుకున్న పాపాన పోలేదు. అనుమతులు లేకుండా బఫర్ జోన్లో నిర్మాణాలు జరుగుతున్న, అదేవిధంగాఅనుమతులులేకుండాబహుళఅంతస్తులు, పెంట్ హౌస్ లు ఇష్ట రాజ్యాంగ అక్రమంగా నిర్మాణం జరుగుతున్న, టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి తమ సొంత జేబులు నింపుకుంటున్నారు. వినాయక నగర్ డివిజన్ పరిధిలోని, మధురానగర్, బండ చెరువులోని సింహాద్రి నగర్ లో అక్రమంగా నిర్మాణం జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అక్కడ వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం ప్రజల్లో సర్వత్ర టౌన్ ప్లానింగ్అధికారులపైఅనుమానాలువ్యక్తమవుతున్నాయి. మల్కాజిగిరిలో అక్రమ కట్టడాలకు పై చర్యలు



టౌన్ ప్లానింగ్ అధికారులు తీసుకోకపోవడం చూస్తుంటే జిహెచ్ఎంసి లో ఉన్నతాధికారులు మల్కాజిగిరి టౌన్ ప్లాన్ కు అధికారులకు వత్తాసు పలుకుతున్నట్టు, వారి అండదండలతోనే యదేచ్ఛగా



జరుగుతున్న అక్రమ కట్టడాలను అడ్డుకోకుండా మల్కాజ్గిరి టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని అర్థమవుతుంది.

# దేశం గర్వించదగ్గ మహోన్నతమైన నిర్ణయం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ

## 'మాట ఇస్తే మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ..."



జనసముద్రంన్యూస్ప్రతినిధి కరీంనగర్:జూలై 17
ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న సర్కార్ రేవంత్ రెడ్డి సర్కారు అనీ "హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు "పేర్కొన్నడం జరిగింది .దీని వల్ల రేపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు అంబరాన్ని అంటుతాయి అని,ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ సర్కార్ తర్వాత అదే మాట మీద హరీష్ రావు గారు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.రైతుల కళ్ళలో ఆనందం చూడడానికే,రైతునీ రాజు చేయడమే కాంగ్రెస్ సర్కార్ ముందున్న లక్ష్యం అని వారు అన్నారు..

# పుల్గర్ చర్ల గ్రామంలో ఘనంగా మొహర్రం పండుగ



జనసముద్రంన్యూస్,జూలై18 వీపనగండ్ల మండలం,పుల్గర్చర్లగ్రామంలోమొహర్రం సంబరాలు,త్యాగానికి,మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే పండుగ మొహర్రం త్యాగ గుణాని గౌరవించేందుకు.. వీరత్వం నుంచి స్ఫూర్తి పొందేందుకు.. కుల మత భేదం లేకుండా ఐక్యతను నింపాలని కోరుకుంటూ గ్రామంలో ఘనంగా మొహర్రం పండుగ జరుపుకుంటారు. డప్పుల మోతలతో పిర్లను ఎత్తుకొని ఊరులో ప్రతి వడకు వెళ్లి ఘనంగా ఊరేగించారు, గ్రామ యువకులు గ్రామపెద్దలు అందరు పాల్గొనిఎలాంటిఅలర్లులేకుంగప్రశాంతంగామొహర్రంసంబరాలుజరుపుకున్నారు

# పండుగ సాయన్న జయంతి,పాలమూరు వీరుడు పండుగ సాయన్న



జనసముద్రం న్యూస్ జులై 18
పోరాటయోధుడు పేద ప్రజల గుండెచప్పుడు పండుగ సాయన్న 133వ జయంతి. సందర్భంగా గుర్క కురుమయ్య కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు మాట్లాడుతూ
పండుగ సాయన్న పేదప్రజలకు దానధర్మాలు చేసిన వ్యక్తిగా, తెలంగాణ రాబిన్హుడ్ గా సుపరిచితుడు. భూస్వాములను పెత్తందార్ల గదులలో ఉన్న ధనధాన్యాలు దోచి పేద ప్రజలకు పంచిన బాహుజన పోరాటయోధుడు మరియు విరాళాలు తీసుకొని పేదలకు పంచిన ఘనతను పొందాడు.ఆధిపత్య శక్తులు సాయన్నను హత్య చేసే పథకంతో ఆనాటి ప్రభుత్వం పండుగసాయన్నను పంపిస్తారు, ధనవంతులను, భూస్వాములను కొట్టి పేదలకు పెట్టటలన్న ఒక్క సూత్రం ద్వారానే ఆధిపత్య శక్తులపై యుద్ధం చేయడం జరిగింది యుద్ధం చేసే క్రమంలో ప్రజలను చైతన్యపరచాడు. బహుజనులపై ఏ వర్గాలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయో గుర్తించి దాన్ని ఎదుర్కొనటానికి జ్ఞాన మనే చదువు కావాలని చదువుకున్నాడు. బహుజన వర్గాలు చదువుకోవాలన్న సందేశం ఇచ్చాడు.ఆ రోజుల్లో పేదల పెళ్ళిళ్లు జరగాలంటే చాలా కష్టంగా ఉండేది. వారు భూమిలేక కరువుకాటకాలతో, పేదరికంతో బాధపడుతూ ఉండేవారు. వారి ఆకలి తీర్చటానికిఆనాడు గ్రామాల్లో పెత్తందార్లు స్వైరవిహారం చేసేవారు. దొరల ఆధిపత్యానికి అడ్డులేకుండా గ్రామాల్లో బడుగు, బలహీన వర్గాల ప్రజలు భూస్వాముల దగ్గర వంగివంగి నడవాల్సి వచ్చేది. వూర్లో పెత్తందార్లకు ఎదురుతిరిగి మాట్లాడేవారు కాదు. ఈ పరిస్థితులను ఎదిరించటానికి సాయుధుడయ్యాడు. సాయుధ దళాన్ని ఏర్పాటుచేసుకున్నాడు.

# నిరుపయోగంగా మారిన వైకుంఠథామం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 17()
మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డులో సుమారు రూ కోటి 15 లక్షల వ్యయంతో నిర్మించిన వైకుంఠథామం పరిసరాలలో పెద్దఎత్తున పిచ్చిమొక్కలు మొలవడంతో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన వైకుంఠథామం అధికారుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారింది.
వైకుంఠథామాల శుభ్రత కోసం వాచ్ మెన్ ను కేటాయించిన, సంబంధిత గ్రీనరి పర్యవేక్షించే అధికారి వాచమేన్ ను సొంత పనులకు వాడుకోవడంతో వైకుంఠథామం అపరిశుభ్రంగా ఉండడంతో ప్రజలు ఎవరు దానిని ఉపయోగించడం లేదు.స్థానిక కౌన్సిలర్ మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని వాపోయారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన నిర్మాణాలు నిరుపయోగంగా మారాయని అధికారులు తక్షణమే స్పందించి వైకుంఠథామాన్ని ప్రజా అవసరాలకు అనుగుణంగా తీర్చదిద్దాలని ప్రజలు కోరుకుంటున్నారు. అలాగే విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న గ్రీనరిని పర్యవేక్షించే అధికారిపై చర్యలు తీసుకొని వైకుంఠథామానికి వాచ్ మెన్ ను కేటాయించాలని స్థానిక కౌన్సిలర్ కోరుతున్నారు..

# దళిత గిరిజనుల ఉద్యమాలకు స్ఫూర్తి ఆదర్శ ఉపాధ్యాయులు గుగులోత్ కిషన్ నాయక్,



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 17
మహబూబాబాద్ 17/07/2024
మహబూబాద్ లో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదర్శ ఉపాధ్యాయులు గూగులోత్ కిషన్ నాయక్ కి సన్మానం చేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, వెంకన్న,హరినాయక్ పాల్గొని మాట్లాడుతూ, ఇటీవల పదవి విరమణ పొందిన కిషన్ నాయక్, ఒకవైపు ఉపాధ్యాయులుగా, అనేక సేవలు చేస్తూ, మరోవైపు దళిత గిరిజన బడుగు నిరుపేద వర్గాల చైతన్యం కోసం వారికి చైతన్య నిస్తు పేదల పక్షపాతి కిషన్ నాయక్ అని అన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోత్ కిషన్ నాయక్, భానుతు సీతారాం నాయక్, రెడ్యానాయక్, ఆదివాసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి మూతి బద్రి, జిల్లా కార్యదర్శి గట్టి శీను, న్యాయవాది వాసం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# చెన్నం శెట్టి వెంకటరమణ లక్ష్మీకాంతమ్మ దంపతులకు ఘన సన్మానం

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జూలై 17 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు టౌన్ పట్టణం నడిబొడ్డున పాత బస్టాండ్ సమీపాన మద్రాస్ రోడ్ లో గల మంచి పేరున్న గుర్తింపు కలిగిన శ్రీ వెంకటరమణ హార్డ్వేర్ యజమానులు చెన్నం శెట్టి వెంకటరమణ చెన్నం శెట్టి లక్ష్మీకాంతమ్మ దంపతులు ఓబులు వారి పల్లి మండలం అప్పారావు సర్కిల్ కాశీనగరంజీవనజ్యోతిఆనంద నిలయం సందర్శించి చిన్నారులకు బాల బాలికలకు దివ్యాంగులకు వృద్ధులకు ప్రత్యేకమైన భోజనాలను ఏర్పాటు చేసి వారి చేతుల మీదుగా అందరికీ వడ్డించి ఉదయం అల్పాహార టిఫిన్ మధ్యాహ్నం ప్రత్యేకమైన స్పెషల్ ఖరీదైన భోజనాలు సాయంత్రం అల్పాహార టిఫిన్ అందించి అనంతరం అందరికీ బట్టలను అందించి గొప్ప మానవత్వం చాటుకున్న శ్రీ వెంకటరమణా హార్డ్వేర్ రైల్వే కోడూర్ షోరూం యజమాని దంపతులు వారి కుటుంబానికి ముక్కోటి దేవతల ఆశీస్సులుజీవిత కాలమంతా ఉండాలని జీవనజ్యోతి ఆనంద నిలయం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి



ఒక్కరు పేరుపేరునా చెన్నంశెట్టి వెంకటరమణా గారికి చెన్నం శెట్టి లక్ష్మీకాంతమ్మ దంపతులకు ప్రత్యేకమైన గొప్ప సన్మానంతో ప్రత్యేక కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపిన జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం

సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి మరియు అన్నమయ్య జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకట్ కుమార్ మరియు తిరుమల




తిరుపతి దేవస్థానం స్పెషల్ ఆఫీసర్ ఎస్ జి ఎస్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల ఉన్నత లెక్చరర్ చంద్రయ్య జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య చరవాణి మాధ్యమాల చరవాణి మాధ్యమాల పబ్లిసిటీ వైరల్ అడ్వైజర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఎవరైనా శుభకార్యాలైన మరి ఏ ఇతర కార్యములైన వారం రోజులు ముందుగా కింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను 9703105755,9014184279,9390679087

# ప్రజల కోసమే ఉచిత ఇసుక విధానం అమలు..డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్

**-ప్రజల అవసరాల మేరకు ఇసుక అందుబాటులో ఉంది.**
**-చట్టబద్ధమైన పన్నులు మరియు లెవీలతో పాటు కార్యకలాపాల ఖర్చు మాత్రమే వినియోగదారుల నుండి వసూలు చేయబడుతుంది.**
**-రీచ్ ప్రాంత రహదారులు, ర్యాంపుల వంటి అభివృద్ధికి మాత్రమే వినియోగం**
**-అక్రమ ఇసుక రవాణా జరుగుతే కఠిన చర్యలు తప్పవు - ఇసుక కంప్లైంట్ టోల్ ఫ్రీ నెంబర్ 1800-425-6025**

జనసంద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూలై 17
ఏలూరు ప్రజల కోసమే ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు చేస్తుందని దళారీ వ్యవస్థ లేకుండా ప్రజలు నేరుగా ఇసుక డిపో నుంచి ఉచితంగా ఇసుకను కొనుగోలు చేయవచ్చని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి మరియు జిల్లా స్థాయి సాండ్ కమిటీ సభ్యులు తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. ప్రజాప్రయోజనార్థం రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలు మేరకు జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుంచి ఉచిత ఇసుక విధానాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఉంగుటూరు మండలం, చేబ్రోలు ఇసుక డిపోని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ జిల్లాలోని వివిధ ఇసుక స్టాక్ పాయింట్లలో నిల్వలు, ఉచిత విధానం అమలుపై మాట్లాడారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో జిల్లాలో ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తుందని అన్నారు. ప్రజలు నేరుగా ఇసుక డిపోలకు వచ్చి రోజుకు 20 టన్నుల ఇసుకను ఆధార్ కార్డు చూపించి ఉచితంగా ఇసుకను పొందవచ్చని అన్నారు. ప్రభుత్వ విధానం ద్వారాఇసుకఅమ్మకాలలో జరుగుతున్నా అక్రమాలు, దళారీ వ్యవస్థ కనుమరుగు అయ్యాయని అన్నారు. జిల్లాలోని ఉంగుటూరు మండలం చేబ్రోలు, కుక్కునూరు మండలం వింజరం , ఇబ్రహీంపేట స్టాక్ పాయింట్లు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. చట్టబద్ధమైన పన్నులు మరియు లెవీలతో పాటు కార్యకలాపాల ఖర్చు మాత్రమే వినియోగదారుల నుండి వసూలు చేయబడుతుందన్నారు. చేబ్రోలు (ఉంగుటూరు మండలం) స్టాక్ పాయింట్ వద్ద టన్నుకు 538 రూపాయలు, వింజరం (కుక్కునూరు మండలం) స్టాక్ పాయింట్ వద్ద టన్నుకు 362 రూపాయలు ,ఇబ్రహీంపేట (కుక్కునూరు మండలం) స్టాక్ పాయింట్ వద్ద 210 రూపాయలు చొప్పున ఛార్జీలుగా జిల్లా స్థాయి సాండ్ కమిటీ (డి.ఎల్.యస్.సి) నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ మొత్తాన్ని రీచ్ ప్రాంత రహదారులు, ర్యాంపులు తదితరాల అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తెచ్చిన ఉచిత ఇసుక విధానాన్ని మైన్స్ అండ్ జియాలజీ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, రవాణా, పోలీస్ తదితర శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ వెట్రిసెల్వి ఏర్పాటు చేసారని ఇసుక అక్రమాలు జరుగుతే కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అక్రమంగా ఇసుక రవాణా జరుగుతే 10 వేల నుంచి లక్ష రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని అలాగే ఇసుక అక్రమాలు నివారించడానికి, సహకారానికి టోల్ ఫ్రీ 1800-425-6025 నెంబర్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 75000 మెట్రిక్ టన్స్ ఇసుక ప్రజలకు అందుబాటులో ఉందని డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు

# అనంత పద్మనాభ స్వామికి ప్రత్యేక పూజలు



జనసముద్రం న్యూస్, జూలై 17, (పాపన్నపేట)
పాపన్నపేట మండల కేంద్రమైన మండల పరిధిలోనితొలి ఏకాదశిపర్వాదినని పురస్కరించుకొని నాగ్సన్ పల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అనంత పద్మనాభ స్వామి వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు బుధవారం వేకువ జాము నుంచే ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకం చేసి పట్టు వస్త్రాలు, వివిధ రకాల పూలు పండ్లతో ప్రత్యేకంగా ఆలంకరించి మంగళహారతి ఇచ్చారు భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకుంటున్నారు

# నేటికీ మానని నెత్తుటి గాయం... కారం చేడు నర మేధం. కవలకుంట్ల. గోవిందప్రసాద్ మాదిగ.



జన సముద్రం న్యూస్ (దొనకొండ ప్రతినిధి)
చైతన్యం కనపడ్డందుకు.... ఆత్మగౌరవం నిన్న పడ్డందుకు. నా వెన్నుముక వానికి ఎదురుగా బరిగిసి నిలబడ్డందుకు వేట కొడవళ్లతో. గండ్రగొడ్డలతో. కత్తులు. బరిసెలతో దళితవాడపై పడి నెత్తు టే రులు పారేలా వేటాడి వెంటాడి నరికిన రోజే జూలై 17 అని నవ్యాంధ్ర మాదిగ చర్మకారులు డప్పు కళాకారుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవల కుంట్ల.గోవింద ప్రసాద్ మాదిగ పేర్కొన్నారు...
దేహాలు ముక్కలైన త్యాగాలతో పోరాట పొద్దుపొడుపుపై తొడ బోసిన రోజు దళిత ఉద్యమాలకు దారులు వేసిన రోజు ఈ రోజు అన్నారు.
దళితుల నెత్తుటి అంకురార్పణలో నడిచిన ఈ దారుణ మారణకాండ కు 35 ఏళ్లు నిండాయని కమ్మ కుల దుహంకారానికి అమరులైన కారం చేయడం మృతవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు తెలియజేస్తున్నామన్నారు. దళిత ఆత్మగౌరవ చైతన్య పోరాటానికి ప్రతీకగా. దేశవ్యాప్త దళిత రక్షణ చట్టాల రూప కల్పనకు ప్రేరణగా. పలు మార్పులకు కేంద్రముగా నిలిచిన వారి త్యాగాలను నిలకట్టలేనివి. నాడు కమ్మ దుహంకారానికి బలి అయినా అలీసమ్మ .గుడ్డు మోషే. దుడ్డు రమేష్. తేళ్ల యెహొషువ తేళ్ల మోషే .తేళ్ల ముత్తయ్య .దుడ్డు అబ్రహం. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని మనసారా కోరుకుంటున్నాను. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వాలు దళితులపై దాడులను అరికట్టాలని దళితులకు మనోనిబ్బరనియాలని కోరుచున్నాము.

# రైతు వేదిక లో రుణమాఫీ సంబరాలు నాగర్ల రఘునాథ్ రెడ్డి పిలుపు



జనసముద్రం వీపనగడ్ల న్యుస్ జులై 18.
ఈ రోజు జరగబోయే రుణమాఫీ సంబరాల్లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి
ఈ రోజు నుండి లక్ష లోపు రుణ మాఫీ ప్రారంభం.
ఈ రోజు మధ్యాహ్నం 3PM గంటలకు గౌరవ ముఖ్య మంత్రి వర్యులు గారిచే నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభము మరియు లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారు
రైతు వేదిక ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించొచ్చు మరియు వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం ) ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుంది.
రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు జరుపుకోవాలి అన్ని నాగర్ల రఘునాథ్ రెడ్డి రైతులకు పిలుపునిచ్చారు,
ఇట్టి కార్యక్రమంలో రైతులు, బ్యాంకు ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, మరియు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సంబరాల్లో పాల్గొంటారు
కావున రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్య లో హాజరుకావాలి కోరారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో డాక్టరేట్ పొందిన శ్రీనివాస్ కు ఘన సన్మానం



యాదాద్రిభువనగిరి జిల్లా జులై.17,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామ వాసి బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకలశ్రీనివాస్కి డాక్టరేట్ పొందిన సందర్భంగాతాజ్పూర్గ్రామముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో పండుగ కిరణ్,ఉడుత రాజు,పండుగ సందీప్,పండుగ శంకరయ్య,గుండెగాళ్ల మహేష్,పండగ నవీన్,గుండగల్లా రాజు,గుండెగాళ్ల ఐలయ్య,పండుగ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేటలో లో భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు

జనసముద్రం న్యూస్, జూలై 17, (పాపన్నపేట )
పాపన్నపేట మండల పరిధిలోని పలు గ్రామాలలో మొహరం ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు బుధవారం మొహరం పండుగ సందర్భంగా పలు గ్రామాలలో పీర్ల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు చెప్పులతో గ్రామంలో పీర్ల ఊరేగింపు నిర్వహించారు గ్రామంలో ఏర్పాటు చేసిన కు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు కుల మతాలకు అతీతంగా పీర్ల ఊరేగింపు కొనసాగిస్తున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పలు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సంబరాలకు ముస్తాబవుతున్న రైతు వేదికలు
# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
# హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్



జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ :
హుజురాబాద్ నియోజకవర్గం లోని రైతు వేదికలు సంబరాలకు ముస్తాబవుతున్నాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ అన్నారు.గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ చేస్తున్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం లోని అన్ని మండలాల్లోని రైతు వేదికల వద్ద వ్యవసాయ అధికారులు, రైతు వేదికలను ముస్తాబు చేస్తున్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు రైతుల ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగిస్తారు.
ఇట్టి కార్యక్రమాన్ని టీవీ మానిటర్ ద్వారా రైతులు ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించేలాగా వ్యవసాయ అధికారులు రైతు వేదికల వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.
లక్ష రూపాయల రుణమాఫీ ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగం ఉంటుంది.
ఇట్టి కార్యక్రమము విజయవంత చేయుట కొరకు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ కాంగ్రెస్ నాయకులకు దిశ నిర్దేశం చేస్తున్నారు.
రైతు ఉత్సవాల సంబరాల భాగంగా రైతులకు కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంపిణీ చేస్తారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని పలు గ్రామాల రైతు వేదికల వచ్చిన రైతులతో రుణమాఫీ సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ పాల్గొంటారు.

# నేడు పాపన్నపేటకు మెదక్ ఎమ్మెల్యే రాక



జనసముద్రంన్యూస్,జూలై 17, (పాపన్నపేట)
పాపన్నపేట మండల పరిధిలోని బాచారం గ్రామానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ బాచారం గ్రామానికి రానున్నారు నలుగురు మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు ఈ మేరకు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను కలిసి ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు

# ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రోహిత్




జన సముద్రం న్యూస్, జూలై 17, (పాపన్నపేట )
పాపన్నపేట మండల పరిధిలోని చిత్రయాల గ్రామంలోని చౌరస్తాలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఏర్పాటు చేసిన బుధవారం మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొత్త ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి గోవిందు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా జరిగిన మొహారం పండుగ



జనసముద్రం న్యూస్ జులై 17 పుల్లల చెరువు.
మండల కేంద్రమైన పుల్లల చెరువులో మొహారం పండుగను వైభవంగా జరుపు కున్నారు.త్యాగానికి ప్రతీక మొహారం పండుగ .ఇస్లాం,ధర్మసంరక్షణకు,ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇమామ్ హుస్సేన్,ఆయన అనుచరులు చేసినత్యాగానికిగుర్తుగాపీర్ల పండుగను జరుపుకుంటారు.
ఆదివారం చిన్న సరిగెత్తు,సోమవారం సందురోజు, మంగళవారం పెద్ద సరిగెత్తు,బుధవారం పీర్ల జల్దీ కార్యక్రమంజరిగింది, చిన్న,పెద్ద సరిగెత్తులలో రాత్రి కి గ్రామస్థులు విచిత్ర వేషధారణలతో గుండం చుట్టు తిరుగుతారు.గ్రామస్థులుతలస్నానమాచరించిపీర్లగుండం లో ని నిప్పులపై నడిచారు.బుధవారం గ్రామంలో పీర్ల ఊరేగింపుజరిగింది.ఊరేగింపులోగ్రామస్థులవేశధారణలు ఆకట్టుకున్నాయి.ఊరేగింపు అనంతరం పీర్లను నీళ్లలో జల్దీ చేశారు.

# నీళ్లు అందక అవస్థలు పడుతున్న గ్రామ ప్రజలు



జూలై 17 (జనసముద్రం న్యూస్ చింతపల్లి):చింతపల్లి మండల కేంద్రంలో నీరు లేక అవస్థలు పడుతున్న గ్రామ ప్రజలు డబ్బులు వెచ్చించి ట్యాంకర్ల ద్వారా నీరు కోరుకునే దుస్థితి వారం రోజుల నుండి మొఖం కడుక్కోవడానికి కూడా నీళ్లు లేక డబ్బులు పెట్టి కొనుక్కొని వాడుకునే పరిస్థితి నీరు డబ్బులు పెట్టి కొనుక్కునే ఘోర దుస్థితి పై పలుసార్లు గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినప్పటికీ కూడా మోట్టర్లు రిపేర్ కు వచ్చినాయి ప్రభుత్వం మాకు మోటార్లు రిపేరు చేయించమని డబ్బులు ఏమీ ఇవ్వలేదు వాళ్లు డబ్బులు ఇస్తే చేయిస్తాం లేకపోతే గ్రామ ప్రజలు డబ్బులు ఇవ్వండి చేయిస్తామని నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్న వైనం ఆందోళనలో గ్రామ ప్రజలు .గురువారం రోజు కాలి బిందెలతో ఎంపిడిఓ,గ్రామపంచాయతీ కార్యాలయల ముందు నిరసన కార్యక్రమం చేపడతామని చింతపల్లి గ్రామ ప్రజలు పలువురు తెలియజేశారు

# ఏడుపాయల అమ్మవారికి తొలి ఏకాదశి పూజలు



జన సముద్రం న్యూస్, జూలై 17, (పాపన్నపేట )
పాపన్నపేట మండల పరిధిలోని శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని దేవాలయంలో బుధవారం తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం మంగళహారతి నీరాజనం చేశారు జిల్లాలోని నలుమూలల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు భారీగా తరలి వస్తున్నారు పాయల్లో పుణ్యస్నానాలు చేసి వనదుర్గమ్మను దర్శించుకుంటున్నారు ఆలయ ప్రధాన అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలభిషేకం



జూలై 17 (జనసముద్రం న్యూస్ చింతపల్లి ) చింతపల్లి మండలం సృసూత గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు ఏకుల సైదులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర3 ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి ఆర్.ఎం.పి ఈఎంపి గ్రామీణ వైద్యులకు శిక్షణ పూర్తి చేసిన వారికి ప్రభుత్వం గుర్తింపునిస్తుందని అదేవిధంగా శిక్షణ పొందని వారికి శిక్షణ ఇచ్చి గుర్తింపు పత్రాలను ఇస్తాము అని తెలియజేయడంతో ఏకుల సైదులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా చింతపల్లి మండల సృస్తుత గ్రామీణ వైద్యుల సంఘం తరపున ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండలం గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు ఏకుల సైదులు ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి యంఎ ఖలీల్ ,ఎస్ ఎస్ చారి ,నాగార్జున చారి ,కర్నాటి నవ చందు ఏం అరుణ్ కుమార్ రవి, నిజాముద్దీన్ వెంకటయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మనీ ఎంటర్ప్రైజెస్ నిందితుల అరెస్ట్

జూలై 17,జనసముద్రం న్యూస్ చింతపల్లి: చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామానికి చెందిన బండి శివ గతం వారంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొడుకొండ్ల చెందిన మదిని మనీష్ రెడ్డి అను వ్యక్తి ఏజెంట్లను పెట్టుకొని అధిక వడ్డీ ఆశ చూపి ప్రజల వద్ద నుండి ఆన్లైన్ ట్రేడింగ్ బిజినెస్ పేరిట పెట్టుబడుల రూపేనా డబ్బులు తీసుకుని, చివరకు అట్టి డబ్బులు తిరిగి ఇవ్వలేక పరారైన మనీష్ రెడ్డి పై బండి శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినది. ఈ కేసు దర్యాప్తులో బుధవారం రోజున మదిని మనీష్ రెడ్డి, నివాసం: గోదుకొండ్ల, వీటి నగర్ మాల్ గ్రామం, చింతపల్లి మండలం, అతనిని అనుచరులు వీరమల్ల మహేష్, నివాసం: గోదుకొండ్ల వీటినగర్ మాల్ మరియు గాదగోని సంధీప్: నివాసం: గ్రామం గొడుకొండ్ల, వీటి నగర్ మాల్ వీరిని అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్ పంపించడం జరిగినది. వీరి వద్ద నుండి Maruti Suzuki Fronx కారు రిజిస్ట్రేషన్ నెంబర్: TS05FP6777, మూడు యాపిల్ ఐఫోన్లు, ఒక





వన్ ప్లస్ స్మార్ట్ ఫోన్, యాపిల్ MacBook Air M1 లాప్టాప్, రెండు బ్యాంకు చెక్కు బుక్కులు, ఒక రిజిస్టర్ బుక్కు, స్టాంపు మరియు ఒక ఫ్లెక్సీ ని సీజ్ చేయడం జరిగినది. బాధితుల నుండి ఆన్లైన్ బిజినెస్ పేరిట అధిక వడ్డీ ఇస్తానని వసూలు చేసిన మొత్తాన్ని మదిని మనీష్ రెడ్డి ఆన్లైన్ బెట్టింగ్ లో ఉపయోగించినట్లుగా మా దర్యాప్తులో తేలింది అంతేకాక పూర్తి సాయి దర్యాప్తునంతరం మిగతా నిందితుల పైన కూడా చర్య తీసుకొనబడును. ఈ విషయంలో ఇప్పటివరకు కొంతమంది బాధితుల వద్ద నుండి వివరాలను సేకరించినాము. ఇంకా ఎవరైనా బాధితులు ఉన్నచో చింతపల్లి మండల పోలీసు స్టేషన్లో సంప్రదించాల్సిందిగా చింతపల్లి మండల ఎస్సై బి యాదయ్య తెలియజేశారు

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు నేస్తం కాంగ్రెస్ ప్రభుత్వం డా, కోట రాంబాబు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జులై 17, చెప్పిన సమయం కంటే ముందే రైతు రుణమాఫీ చేస్తున్నామని గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు తెలిపిన విధంగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు అని డా.కోట రాంబాబు అన్నారు. చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధ్యమేనని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించింది అని తెలిపారు. రేపటి రాజకీయ భవిష్యత్తు రుణమాఫీతో ముడిపడి ఉంది. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వగా చెప్పిన దాని కంటే ముందే రుణ మాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్తే ఇది అసాధ్యం అని చాలా మంది అన్నారు కానీ చిత్తశుద్ధి ఉంటే అన్నీ సాధ్యమేనని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించింది. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ 28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారు అని అన్నారు. రైతు రుణ మాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే కష్టమైనా రుణమాఫీ చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి గారు తెలిపారు అని అన్నారు. రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది అని భరోసా ఇచ్చి రుణ మాఫీ చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# హుజూరాబాద్ లో పిచ్చి కుక్కల హల్చల్.. దాడిలో 30 మందికి గాయాలు-ఒకరి పరిస్థితి విషమం..





జూలై 17,జనసముద్రం న్యూస్, కరీంనగర్ //: హుజురాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో పిచ్చి కుక్కల స్వైర విహారం చేసి 30 మందిపై దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలయ్యారు. బుధవారం రాత్రి మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి గ్రామంలో,పట్టణంలోనిప్రతాపవాడ,మామిండ్లవాడ, గాంధీనగర్, పద్మనగర్, విద్యా నగర్, ఏకలవ్యనగర్ లలో 30 మందిని పిచ్చి కుక్క లు సాయంత్రం నుండి రాత్రి వరకు కరువగా పలువురికి గాయాలు అయ్యాయి. ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతోవరంగల్ఎంజీఎంఆస్పత్రికితరలించారు . అయితే ఇటీవలనే బల్దియా అధికారులు హైదరాబాదు నుండి ప్రత్యేకంగా కుక్కలను పట్టే వారిని తీసుకువచ్చి సుమారు ఐదు రోజులపాటు 500 కుక్కలను పట్టి అడవి ప్రాంతానికి తరలించి వదిలేశారు. ఒక్కొక్క కుక్కకు బల్దియా 300 నుండి 500 వరకు వారికి చెల్లించగా ఇక వీధి కుక్కలు లేవు అనుకుంటున్న తరుణంలో ఒకేరోజు పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో వెర్రి కుక్కలు వీరవిహారం చేసి కనిపించిన ప్రతి ఒక్కరిపై దాడి చేసి కరవడంతో గాయాలకు గురై ఆస్పత్రి బాట పట్టారు. హుజురాబాద్ ఏరియా ఆస్పత్రిలో అంతమంది ఒకేసారి రావడంతో సరిపడా కుక్క కాటుకు వేసే ఇంజక్షన్లు లేక పలువురు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి చికిత్స పొందారు. ఒకరిని మాత్రం వరంగల్ ఎంజీఎం కు పంపడంతో అక్కడ కోలుకుంటున్నారు. బల్దియా అధికారులు పట్టణంలో పూర్తిస్థాయిలో వీధి కుక్కలు, వెర్రి కుక్కల భారి నుండిప్రజలనురక్షించాలనిపలువురు కోరుతున్నారు

# కొండాపూర్ లో భక్తిశ్రద్ధలతో ఘనంగా మొహర్రం వేడుకలు

- పీరీలఊరేగింపు,నిమజ్జనం...
- భక్తులను ఆకట్టుకున్న వివిధ రకాల వేషాధారణలు..
- మొహర్రం వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు



జూలై 17,జనసముద్రం న్యూస్ చిగురుమామిడి: మొహర్రంవేడుకలను కరీంనగర్జిల్లాచిగురుమామిడి మండలంకొండాపూర్ గ్రామంలో కులమతాలకు అతీతంగాభక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

ఈ సందర్భంగా పీరీలను గ్రామంలోని పలు విధుల గుండా ఊరేగించి ఉత్సవాలను జరిపారు.

మొహర్రం వేడుకలకు కొండాపూర్ గ్రామంలో ప్రత్యేకత ఉండడంతో వివిధ గ్రామాల నుంచి పట్టణం నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఈ





మొహరంలో వేడుకల్లో పాల్గొన్నారు.

మసీదులలో ప్రత్యేకంగా అలంకరించిన పేర్లకు ఆయా గ్రామాల్లోని భక్తులు పూలు దట్టీలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు.రాత్రి భక్తులు వివిధ రకాలవేషాధారణలతోవచ్చినవారినిఆకట్టుకున్నారు. అసైదుల అంటూ డప్పు చప్పులతో అలైబలై కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. కొండాపూర్ గ్రామంలో వరం పట్టుట అనే కార్యక్రమానికి భక్తుల నుండి అనూహ్య స్పందన లభిస్తుంది. కొండాపూర్ గ్రామంలో ఈ మొహరం వేడుకలను గ్రామాలను పలుకులసంఘాలుకమిటీగాఏర్పడి నిర్వహిస్తున్నట్లు పలువురు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బింగి లక్ష్మీనారాయణ,పిల్లి రమేష్, చీకుట్ల రాజు,చీకుట్ల సదయ్య, సబ్బని సంపత్,మీస శ్రీనివాస్,పైడిపల్లి రాజశేఖర్ గౌడ్,ఎండికాశీం,కమల్, కనగండ్ల సతీష్,మాడిశెట్టి కిరణ్ కుమార్,,కనగండ్ల అజయ్,జొన్నగడ్డల మహేంద్రపటేల్,పోతరవేనిహరీష్ యాదవ్,పైడిపల్లి సంతోష్ గౌడ్,మావురపు అశోక్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ధర్నాలను జయప్రదం చేయండి

## -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు


యాదాద్రి భువనగిరి జిల్లా
జూలై.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి మండలంలోని గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 22, 23 తేదీలలో గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు, 29వ తేదీన మండల తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. బుధవారం సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం స్థానిక సుందరయ్య భవన్ భువనగిరిలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరు మల్లేశం అధ్యక్షతన జరుగగా సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో ప్రజలు పెద్ద ఎత్తున సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. సిపిఎం పోరుబాటలో భాగంగా ఈనెల ఒకటి నుంచి గ్రామాలను పర్యటిస్తే గ్రామాలలో నేటికీ రోడ్లు,మురికి కాలువలు,విద్యుత్తు,లింకు రోడ్లు,కాలువల పైన బ్రిడ్జిల నిర్మాణం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.గ్రామాలలో సర్పంచుల పరిపాలన లేకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలన అభివృద్ధి కుంటుపడిందని చాలా గ్రామాలలో చెత్త పేరుకుపోయి దోమలు ప్రజలను కుట్టడంతో అనేక రకాలైన వ్యాధులకు గురవుతున్నారని అన్నారు. గ్రామాల్లో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు.నేటికీ అనేకమంది పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు లేక అవస్థలు పడుతున్నారని




వారందరికీ ప్రభుత్వము తక్షణం ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వవలసిన అవసరం ఉందని అన్నారు. ఇంకా పెన్షన్స్ రేషన్ కార్డులు లేనివారు కూడా అనేకమంది ఉన్నారని వారందరికీ వెంటనే ప్రభుత్వం బాధ్యతగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.చాలా గ్రామాలలో పెద్దపెద్ద కాలువల పైన బ్రిడ్జి నిర్మాణం చేయవలసి ఉన్నదని,కొన్ని గ్రామాలలో విద్యుత్తు సమస్య ఉన్నాయని,మరికొన్ని గ్రామాలలో భూముల సమస్యలు కూడా ఉన్నాయని వీటి పరిష్కారం కోసమే పంచాయతీ కార్యాలయాల ముందు,తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నర్సింహ కోరినారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ,మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు కొండమడుగు నాగమణి,మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య,అబ్దుల్లాపురంవెంకటేష్,మోటేఎల్లయ్యపాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జగన్నాథుడి రథోత్సవం

(జనసముద్రం న్యూస్ గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి)
ద్వారకాతిరుమల, జులై 17:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ప్రసిద్ధిగాంచిన ద్వారకాతిరుమల చిన్న వెంకన్న ఆలయానికి ఉపాలయమైన లక్ష్మీపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర సంతాన వేణుగోపాల జగన్నాథ స్వామి వారి ఆలయంలో శ్రీ జగన్నాథుని రథోత్సవాల ఈనెల 7వ తేదీ నుంచి 17వ తేదీ వరకు అత్యంత వైభవముగా నిర్వహించారు. ద్వారకా తిరుమల మండలం. తిమ్మాపురం గ్రామ మహిళా భక్తులు స్వామి వారికి వివిధ రకాల స్వీట్స్ లతోసారిని సమర్పించారు. రథోత్సవంలో భాగంగా చివరి రోజు స్వామి వారి రథమహోత్సవం శ్రీ వైఖానస ఆగమ విధిగా దశావతార అలంకారాల లోభాగంగా 10రోజు స్వామివారు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిగా అలంకారంలో



భక్తులకుదర్శనమిచ్చారు.స్వామివారినిదర్శించుకున్న భక్తులు పూజలు నిర్వహించుకున్నారు.నేటితో జగన్నాథుడు రథత్సవములు ముగియడంతో చివరి రోజుస్వామివారువిశేషసుగంధభరితపుష్పమాలికల తో విద్యుత్ దీపాలంకరణలతో ప్రత్యేకంగా అలంకరించిన రథముపై బలభద్ర సుభద్ర జగన్నాథ స్వామి వారిని వేంచేసి శుభముహూర్త సమయములో అర్చకులు పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. స్వామివారు రథము ముందు భాగములోఅర్చకులుప్రత్యేక పూజలునిర్వహించారు. అధికారులుటెంకాయలనుకొట్టిరథోత్సవాన్నిత్రాడులా గిప్రారంభించారు.తిమ్మాపురం గ్రామం నకు ఊరేగింపుగా మేళ తాళాలు మంగళ వాయిద్యాలు, మహిళ భక్తుల చిన్నారుల కోలాట నృత్యాలు,విశేష వేషధారణల నడుమ బయలుదేరి తిమ్మాపురం గ్రామపురవీధులలోజగన్నాధునిరథమహోత్సవాన్ని కనులపండుగగా.వీక్షించిన భక్తులు జగన్నాథ నామస్మరణలతో బలబద్ర సుభద్ర జగన్నాథ స్వామివారినిదర్శించుకునిటెంకాయలనుసమర్పించి, కర్పూరహారతులు,ఇచ్చారు.ఆలయఅధికారులుగ్రా మపెద్దలుపర్యవేక్షణలోతిరుగుప్రయాణమైస్వామివా రిసన్నిధికిచేరుకున్నారు.

# గంగాణమ్మ తల్లి ఆలయాన్ని దర్శించిన్న ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు

జనసముద్రం న్యూస్, జులై 17,
పోలవరంనియోజకవర్గం, ఏలూరు జిల్లా, బుట్టాయగూడెం మండలం , బుట్టాయగూడెం గ్రామంలో తొలి ఏకాదశి పర్వదినాన పోలవరం శాసన సభ్యులైన చిర్రి బాలరాజు , ఏలూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం. సాయి మరియు మండల అధ్యక్షులు మెట్ట.బుచ్చిరాజు కలిసి బుట్టాయిగూడెం గంగాణమ్మ తల్లి ఆలయాన్ని మరియు కుమ్మరిగట్టు గ్రామంలో శ్రీ విగ్నేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు,
ఈ కార్యక్రమం లో జనసేన , తెలుగుదేశం పార్టీ మండల



నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## భగ్గుమంటున్న జర్నలిస్టులు

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఘటన.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 17

జర్నలిస్టు పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్న మహబూబాబాద్ జిల్లా జర్నలిస్టులు. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ నియోజక వర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జరుగుతున్న క్రమంలో జరుగుతున్న కార్యక్రమాన్ని వీడియో చిత్రీకరిస్తున్న జర్నలిస్టును పట్టణంలోని సిపిఐ పార్టీకి చెందిన బ్రాహ్మణపల్లి అజయ్ సారథి,విజయ సారథి ల అండదండలతో అదే పార్టీకి చెందిన కొంతమంది వ్యక్తులు %ఎ%3 న్యూస్ జిల్లా రిపోర్టర్ పై అక్కడే స్టేజి పక్కన ఉన్నటువంటి సిపిఐ పార్టీ కి చెందిన వ్యక్తులు చేయి చేసుకోవడం దురదృష్టకరం. ఈ సంఘటన పై భగ్గుమంటున్న జర్నలిస్టులు,మహబూబాబాద్ నియోజక వర్గం ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ ఇప్పటికే జర్నలిస్ట్ పై దాడి ఖండించినట్లు సమాచారం. మరో పక్క దాడికి పాల్పడిన వారిపై పోలీసు స్టేషన్ లో కేసు పెట్టినట్లు సమాచారం. ఎమ్మెల్యే సొంత గ్రామ జర్నలిస్టు కు తన కార్యాలయం లో రక్షణ లేకుండ ఇలా జరుగుతే ముమ్మందు ఏం జర్నలిస్టులు రాజకీయ నాయకులకు ఎలా వార్తలు కవర్ చేస్తారనిజర్నలిస్టులు రాజకీయ నాయకులను ప్రశ్నిస్తున్నారు. వెంటనే జర్నలిస్టు పై దాడి చేసిన వ్యక్తులపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న జర్నలిస్టుల పై ఎటువంటి దాడులు జరగకుండాపోలీసులు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్న మహబూబాబాద్ జర్నలిస్టులు...

## A. P. T. W. R.(Girls )School & college

### ఆకస్మిక తనిఖీ చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





జనసముద్రం న్యూస్, జూలై 17,

పోలవరం నియోజకవర్గం, ఏలూరు జిల్లా, బుట్టాయిగూడెం మండలం బోసురాజుపల్లి గ్రామంలో A. P. T. W. R.(Girls )School & college ను మధ్యాహ్నం భోజన సమయంలో , పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆకస్మిక తనిఖీ చేశారు, అదే సమయంలో

,క్లాస్ రూమ్స్ , వంటశాలను, పరిశీలించి, పిల్లలకు సరైన మంచి భోజనం మెనూ ప్రకారం పెట్టాలని ఆదేశించారు , అవకతవకలు రాకుండా జాగ్రత్తగా గా పని చేయాలనీ సూచించారు, స్కూల్ మరియు కాలేజీ లో ఉన్న సమస్యలపై ITDA PO గారితో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తాని తెలిపారు, సెక్యూరిటీ కీ కావలిసిన షెల్టర్ ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆయన సొంత నిధులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ , బిజెపి పార్టీ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram